





www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


బుధవారం 5 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 76 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

కేవలం 15 నిమిషాల్లో రూ.14 లక్షల కోట్లు ఆవిరి



# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

- -అందుకోని డబుల్ డిజిట్ టార్గెట్..
- -14 సీట్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం
- -8సీట్లతో సరిపెట్టుకోనున్న హస్తం
- -కాంగ్రెస్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్
- -తన సీటును దక్కించుకున్న ఎంఐఎం
- -మాధవీలతపై అసదుద్దీన్ ఘన విజయం..
- -వరుసగా 5సార్లు గెలిచిన రికార్డు
- -లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం
- -సొంత జిల్లాలో సిఎం రేవంత్‌కు ఝలక్
- -ఓటమి దిశగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్
- -గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ







**హైదరాబాద్,జూన్4(అక్షరం న్యూస్):**
తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్.దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10-12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు.

## మూడోసారి అధికారం

# కమలదళానిదే


- సీట్లు తగ్గినా.. అధిక్యం దిశలో ఎన్డీయే..!
- 300 మార్క్ సీట్లలో ఆధిక్యం
- పలు రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా బీజేపీ
- గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం
- రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు
- బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ
- 29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
- ఒడిశాలో ముగిసిన నవీన్ పట్నాయక్ శకం
- బీజేడీ ప్రభుత్వానికి బీజేపీ చెక్
- నవీన్ డబుల్ హ్యాట్రిక్ ఆశలకు బ్రేక్
- ఫలితాల సరళిలో వెనుకంజలో బీజేడీ
- స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ అడుగులు

న్యూఢిల్లీ,జూన్4: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు



# ఏపీ ప్రజల విస్పష్ట తీర్పు

- -టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు
- -వైకాపాకు ప్రతిపక్ష హోదా కూడా కట్టబెట్టని ఓటర్లు
- -ఓటమి పాలయిన వైకాపా మంత్రులు
- -రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి
- -21 స్థానాల్లో పోటీ చేసి అన్నింటా గెలిచిన జనసేన
- -పొత్తులతో లాభపడ్డ బిజెపి నేతలు
- -9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు
- -ప్రభుత్వం ఏర్పాటుపై పవన్ కళ్యాణ్‌తో చర్చలు







**అమరావతి,జూన్4(అక్షరం న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్దం చేసుకుంటోంది. ఇకపోతే అధికార వైకాపాను ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు గాను తాజా సమాచారం మేరకు టిడిపి 136 సీట్లను గెల్చుకోబోతున్నది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి 7 సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా పదిసీట్ల వద్దే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు.టిడిపి ప్రముఖులంతా విజయం సాధించారు.

## లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర

# పరాజయం

ఒక్కచోట కూడా గెలవని బీఆర్ఎస్ లేని అభ్యర్థులు

**హైదరాబాద్,జూన్4(అక్షరం న్యూస్):**
లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బిఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా



# ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి

- -అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలకు మంచే చేశా
- -రైతన్నలకు, విద్యార్థులకు ఎంతో మేలు చేశా
- -అయినా వారి ప్రేమాను రాగాలు ఏమయ్యాయో
- -ఫలితాలపై ఆవేదన వ్యక్తం చేసిన జగన్



# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

జెర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హోరాహోరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యతలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బీజేపీ తరఫున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు. తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఒవైసీ. అయితే బీజేపీ నుంచి భగవంత రావు, బీఆర్ఎస్ నుంచి పుస్తే శ్రీకాంత్, కాంగ్రెస్ నుంచి ఫిరోజ్ ఖాన్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024లో ఇదే హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేశారు. అయితే ఎప్పుడూ లేనంత టఫ్ ఫైట్?ను ఎదుర్కొన్నారు. బీజేపీ తరఫున విరించి హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మాధవీ లత పోటీ చేశారు. చివరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. దీంతో వరుసగా ఐదు సార్లు ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. మరోవైపు సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది. ఇక్కడ బీజేపీ అభ్యర్థి డికె అరుణ విజయం దాదాపుగా ఖరారు అయ్యింది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 8 చోట్ల లీడ్ లో కొనసాగుతున్నది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పేలా లేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 25,957 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేయడం ఖాయం. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బీఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపి కి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

## లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ఘోర పరాజయం

గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపి కి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

## ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి

అమరావతి,జూన్4: ఎన్నికల్లో ఓటమిపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం వెలువడ్డ ఫలితాల అనంతరం తాడేపల్లిలోని నివాసంలో సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఊహించని విధంగా ఫలితాలు వస్తాయని అనుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అవ్వతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైతన్నలు చూయించిన ఆప్యాయత, ప్రేమానురాగాలు ఫలితాల్లో ఏమయ్యాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.చాలిచాలని పెన్షన్ ను పెంచి అవ్వ,తాతల ఇంటి వద్దకే వెళ్లి అందజేశాం. వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. అక్క చెల్లెలకు అన్ని రకాలుగా అండగా ఉన్నాం. జీరో వడ్డీ, ఆసరా, చేయూతను అందించాం, కోటి 5 లక్షల మంది అక్క చెల్లెళ్ల ప్రేమాభిమానులు ఏమయ్యాయో తెలియదని అన్నారు. పిల్లల చదువుల కోసం 12 లక్షల తల్లులు అకౌంట్లోకి డబ్బులు జమ చేశారు. 54 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి సహాయం ఇచ్చాం . వీరి ఆప్యాయతా ఏమైందో తెలియదని అన్నారు. కోట్లాది మందికి మంచి చేసినా ఎక్కడ పొరపాటు జరిగిందో ఊహించలేక పోతున్నామని జగన్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ప్రజల కోసం మేలు జరుగాలని తాపత్రయపడ్డాం. ఎప్పుడు చూడని విధంగా మార్పులు తీసుకువస్తూ పేదలకు అండగా పనిచేశాం. గొప్ప పనులు చేసినా తరువాత వారి అభిమానం, ఆప్యాయత ఏమైందో తెలియని వివరించారు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఓటమి నెపాన్ని ఎవరిని ప్రశ్నించమని, ప్రజల తీర్పును శిరసా వహిస్తామని పేర్కొన్నారు. పేదలకు అండగా ఉంటాం . పేదల పక్షాన అసెంబ్లీ లో ప్రతిపక్షంగా గళం విప్పుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలు అనుభవించాం. అంతకన్నా కష్టాలు ఇప్పుడు పెట్టినా కూడా సిద్ధంగా ఉన్నాం. సిద్ధంగా ఎదుర్కొంటామని ఆయన వెల్లడించారు.

## ఘోర పరాజయంపై ఆత్మవిమర్శ చేసుకుంటాం

### వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి వెల్లడి

నెల్లూరు,జూన్4: ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఊహించని రీతిలో వైసీపీ ఘోర పరాజయం పాలైంది..! వైనాట్ 175 అన్న వైసీపీ ఇప్పుడు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యింది..! బహుశా ఇంత దారుణంగా అధికార పార్టీ ఓడిపోతుందని వైసీపీ కలలో కూడా ఊహించి ఉండదేమో.! ఈ ఓటమిని ఆ పార్టీ కార్యకర్తలు, వీరాభిమానులు.. వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం ఈ ఓటమిపై పార్టీ నేతలు స్పందించలేని పరిస్థితి నెలకొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకూ కేవలం నలుగురంటే నలుగురు అభ్యర్థులు మాత్రమే గెలవడం గమనార్హం. ఇవన్నీ ఒక ఎత్తయితే కడప జిల్లాలో మూడు సీట్లకే వైసీపీ పరిమితం కావడం.. అందులోనూ జగన్ ఒక్కరు కావడమేంటి..? అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి. ఇక ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే టీడీపీ క్లీన్ స్వీప్ చేసేసింది. అసలు వైసీపీ ఊసే లేకుండా పోయింది. వైసీపీ పరాజయంపై నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన సీనియర్ నేత విజయసాయిరెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి వచ్చాక మీడియాతో మాట్లాడారు. 'ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలు కూటమికి అనుకూలంగా తీర్పునివ్వడం జరిగింది. ప్రజాస్వామ్యలో ఎవరైనా ప్రజల తీర్పును శిరసావహించాల్సిందే విషయం అందరికీ తెలిసిందే.. అది రాజ్యాంగ బద్ధం కూడా. వైసీపీ ఎదుర్కొన్న ఈ ఓటమికి కారణాలేంటి..? అనే దానిపై సమీక్ష చేయాల్సి ఉంది. ఎక్కడ పొరపాటు జరిగింది..? ఆ పొరపాటును ఎలా సరిదిద్దుకోవాలి..? ప్రజలకు నచ్చని పని వైసీపీ ఏం చేసింది..? మేం చేసిన పనులు, సంక్షేమ పథకాలను ప్రజలు ఎందుకు ఆదరించలేదనే విషయాన్ని కూలంకుషంగా చర్చించి .. ప్రతి నియోజకవర్గం నాయకులందరితో సమీక్ష నిర్వహించి మా అధ్యక్షుల వారు తదుపరి కార్యాచరణ చేపడుతారు' అని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు.

## చంద్రబాబుకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్,జూన్4: ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీ గెలిచినా సాధారణ మెజారిటీ వస్తుందని అంతా భావించగా.. ఎగ్జిట్ పోల్స్ కు భిన్నంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలిపారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతున్నందున.. తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటూ, అభివృద్ధి పథం వైపు సాగుదాం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ఎపి ప్రజల విస్పష్ట తీర్పు

నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అభివృద్ధిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ధి నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు, రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ధి చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించే దిశగా ఉంది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం.. 8-10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ.. కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. ఇప్పటికే 117 స్థానాల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు.. మరో 17 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా.. చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది.

ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలూరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రులంతా ఓటమి చెందారు. జగన్ మాత్రమే పులివెందులలో విజయం సాధించారు.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

న్యూఢిల్లీ,జూన్4: లోక్ సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తారని ప్రజలు చూస్తున్నారు. అదే సమయంలో స్టాక్ మార్కెట్ కూడా పుంజుకుంది. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో పుంజుకుంది. చాలా మంది పెట్టుబడిదారులు లాభాల ముఖం చూసేందుకు డబ్బును కుమ్మరించారు. అయితే ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే స్టాక్ మార్కెట్‌లో అల్లకల్లోలం ఏర్పడింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. ఉదయం ఏడు గంటలకు మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ పతనమైంది. 15 నిమిషాల్లోనే మార్కెట్ నుంచి 14 లక్షల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయి. తాజా వార్తల ప్రకారం స్టాక్ మార్కెట్ లో 21 లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఎన్నికల తర్వాత స్టాక్ మార్కెట్ మందగించిన చోట ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్టాక్ మార్కెట్ పుంజుకుంటుంది. జూన్ 1న చివరి రౌండ్ పోలింగ్‌లో ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. ఇక ఎగ్జిట్ పోల్ ప్రివ్యూ చూసిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. సెన్సెక్స్ సూచీ 76,000 దాటింది. నిఫ్టీ కూడా 23 వేల మార్క్‌ను దాటింది. అయితే ఈరోజు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే అందుకు పూర్తి విరుద్ధమైన చిత్రం కనిపించింది. మంగళవారం ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ సూచీ 2100 పాయింట్లు పడిపోయింది. కొద్దిసేపటికే ఇండెక్స్ 2700 పాయింట్లు పడిపోయింది. మరోవైపు నిఫ్టీ ఇండెక్స్ కూడా 22,450 దిగువకు పడిపోయింది. ఉదయం 11 గంటలకు సెన్సెక్స్ 4100 పాయింట్లు పతనమైంది. నిఫ్టీ కూడా 22,100 పాయింట్లకు పడిపోయింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఆర్ఐఎల్, ఐసిఐసిఐ బ్యాంక్ దాదాపు 11 శాతం పడిపోయాయి. కాగా .. మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5,000 పాయింట్లకు పైగా క్షీణించింది.ఒక అంచనా ప్రకారం, ఈరోజు మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40 లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5000 పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతిపెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే ఈరోజు ప్రారంభమైన పతనం ఎంతకాలం కొనసాగుతుందో కచ్చితంగా చెప్పలేం. ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లపాటు సుస్థిరమైన పాలన అందించగలదని భరోసా ఇచ్చిన తర్వాత మార్కెట్ రికవరీ కనిపిస్తోంది.

ఈ గత స్టాక్ మార్కెట్ క్రాష్ అయిన సంఘటనలు:

1992: హర్షద్ మెహతా కుంభకోణం: స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ గా పేరుగాంచిన హర్షద్ మెహతా స్టాక్, ఆర్థిక అవకతవకలు 1992లో వెలుగులోకి వచ్చాయి. ఆ ఒక్క ఏడాదిలో సెన్సెక్స్ 50 శాత పాయింట్లకు పైగా పతనమైంది. ఆ కాలంలో ఇన్వెస్టర్లు రూ.4,000 కోట్లు నష్టపోయారు.

2008: %ఖూ% ఆర్థిక సంక్షోభం: యునైటెడ్ స్టేట్స్‌లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతదేశం మినహాయింపు కాదు. జనవరి 21, సోమవారం ఒక్కరోజే సెన్సెక్స్ దాదాపు ఒకటిన్నర వేల పాయింట్లు పడిపోయింది. 20,000 పాయింట్లకు పైగా స్థాయిలో ఉన్న సెన్సెక్స్.. ఆ ఏడాది చివర్లో 10,000 పాయింట్ల దిగువకు పడిపోయింది.

2015-2016: డీమోనిటైజేషన్, గ్లోబల్ ఫినామినేన్: 2015, 2016లో భారతదేశ సెన్సెక్స్ 30 శాతంకి పైగా తగ్గుదల కనిపించింది. తొలుత కొన్ని అంతర్జాతీయ పరిణామాలు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. చైనా తన కరెన్సీ యువాన్ విలువను తగ్గించింది. యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాలని బ్రిటన్ నిర్ణయించింది. ఈ రెండు పరిణామాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతేకాకుండా, చమురు ధరలు పడిపోవడం, గ్రీస్ రుణ సంక్షోభం కూడా గాయానికి తోడయ్యాయి. బ్యాంకుల నిరర్థక ఆస్తుల పెరుగుదల, ఇతర ఆర్థిక సంక్షోభాలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. 2016లో ప్రభుత్వం తీసుకున్న డీమోనిటైజేషన్ చర్య భారత ఆర్థిక మార్కెట్‌ను మరెక్కడా లేని విధంగా కదిలించింది. నవంబర్ 2016 నెలలో సెన్సెక్స్, నిఫ్టీ నాలుగు రోజుల్లో 4% పెరిగాయి. 6 శాతం క్షీణించింది.2020: కోవిడ్ సంక్షోభం: 2020లో కోవిడ్ మహమ్మారి ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసింది. దాని పర్యవసానాలు మానవజాతి ఇంతకు ముందెన్నడూ చూడనివి. ఒక్క వారంలోనే సెన్సెక్స్ దాదాపు 14,000 పాయింట్లు పడిపోయింది. మార్చి 23, 2020న, సెన్సెక్స్ లోయర్ సర్క్యూట్‌కు చేరుకోవడంతో ట్రేడింగ్ 45 నిమిషాల పాటు నిలిచిపోయింది. ఇలా పదిరోజుల్లో రెండుసార్లు జరిగింది. దీనికి తోడు 2004 లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఓడిపోవడంతో మార్కెట్ కూడా కుదేలైంది. అప్పుడు కూడా స్టాక్ మార్కెట్ పతనమైంది. ఈ ప్రత్యేక తిరోగమన సమయంలో మార్కెట్ రికవరీ కాలం ఎదుర్కొంది. కొన్నిసార్లు కోలుకోవడానికి ఒకటి నుండి ఒకటిన్నర సంవత్సరాలు పట్టవచ్చు.

## మూడోసారి అధికారం


# కమలదళానిదే

కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.

కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూ-టర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ-టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్‌లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమిలోకి తిరిగొచ్చినా ఆశ్చర్యనపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పుడు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి. కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13-14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253-254 సీట్లు వచ్చి చేరుతాయి. మరోవైపు.. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కి అటుఇటుగా స్థానాల్ని కైవసం చేసుకోవచ్చు. కాబట్టి.. ఇండియా కూటమి గెలవాలంటే, ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడబెట్టుకోవాల్సి వస్తుంది. మరి..÷నైల్ రిజల్ట్స్ ఎలా వస్తాయో చూడాలి. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అధికార బిజూ జనతాదళ్ పార్టీ ఫలితాల సరళిలో వెనుకంజలో ఉంది. దాదాపు ఓటమి దిశగా పతనం అంచున పయనిస్తోంది. ఇప్పటి వరకు వరుసగా ఐదుసార్లు ఆ రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకున్న బీజూ జనతా దళ్(బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్.. ఈ సారి డబుల్ హ్యాట్రిక్‌పై కన్నేశారు. కానీ నవీన్ పట్నాయక్ ఆశలు ఆవిరయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికార బిజూ జనతా దళ్ తర్వాత స్థానంలో ఉంది. ఈ దఫా ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్?కు బీజేపీ నుంచి గట్టి పోటీనే ఎదురైంది. సంబల్ పుర్?లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆధిక్యంలో ఉండగా, పూరీ నుంచి సంబిత్ పాత్రా ముందంజలో ఉన్నారు. బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కంటాబాంజీ నుంచి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార బిజూ జనతాదల్ (బీజేడీ) వెనుకబడింది. నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై బీజేపీ చేసిన వ్యతిరేక ప్రచారం వర్కవుట్ అయినట్లు కనిపిస్తోంది. ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడంపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. దీనిపై నవీన్ పట్నాయక్ మోదీ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాగా సుదీర్ఘ కాలంగా పవర్‌లో ఉన్న బీజేడీపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చినట్లు కనిపిస్తోంది.మొత్తం 147 సీట్లున్న ఒడిశా అసెంబ్లీలో బీజేపీ 74, బీజేడీ 46 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఫలితాల సరళి ప్రకారం బీజేపీ ఆధిక్యం ప్రదర్శిస్తోంది. కాషాయ పార్టీ మేజిక్ ఫిగర్ దాటి అత్యధిక సీట్లలో ముందుండగా బీజేడీ తక్కువ సీట్లలో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 12 సీట్లలో ఇతరులు 3 సీట్లలో ముందంజలో ఉన్నారు. ఒడిశాలో అధికార బీజేడీకి బిగ్ షాక్ తగిలింది. రాష్ట్రంలో తొలిసారి అధికారం దక్కించుకునే దిశగా బీజేపీ పయనిస్తోంది. అత్యధిక అసెంబ్లీ సీట్లలో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతోంది. అధికార బిజూ జనతా దళ్ తర్వాత స్థానంలో ఉంది. ఈ దఫా ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్?కు బీజేపీ నుంచి గట్టి పోటీనే ఎదురైంది. సంబల్ పుర్?లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆధిక్యంలో ఉండగా, పూరీ నుంచి సంబిత్ పాత్రా ముందంజలో ఉన్నారు. బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కంటాబాంజీ నుంచి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.సీఎం నవీన్ పట్నాయక్ కూడా డబుల్ హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కానీ ఈసారి ఒడిశాపై కన్నేసిన బీజేపీ.. నవీన్ దూకుడుకు బ్రేక్ వేసింది. పట్నాయక్ ప్రభుత్వ ఆధిపత్యాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒడిశాలో పనిచేశాయి. కాంటబంజి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నవీక పట్నాయక్ వెనుకంజలో ఉన్నారు.. ఒడిషాలో మొత్తం 147 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా..బీజేపీ అధికారం చేజిక్కించుకునే దిశగా కొనసాగుతోంది.



# చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా

# కాంగ్రెస్‌తోనే సాధ్యం..

**ఎవరూ ఊహించని మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు..**

**మీ వాణిని ఆర్ఆర్ఆర్ ఢిల్లీలో వినిపిస్తారు.**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం/తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. 4,62,011 లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక పరిధిలోని ప్రజలంతా ఏం కావాలని కోరుకుంటున్నారో.... వారి పక్షాన ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని సోనియమ్మ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ దిగ్గజాలు హర్షించేలా ఖమ్మంలోని కాంగ్రెస్ శ్రేణులంతా సంబురాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# రఘురాంరెడ్డిది ఆల్ టైం రికార్డు..

**-ఇంతటి మెజారిటీని అందించిన ప్రజలకు రుణపడి ఉంటాం ..**

**-ఉభయ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణుల కృషి మరువలేనిది...**

**-బీఆర్ఎస్ రాష్ట్రంలో బీజేపీకి బీ పార్టీ లా వ్యవహరించింది..**

**-రెండు మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరగడం ఖాయం ..**

**-కాంగ్రెస్ ఎంపీ విజయానంతరం కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ఖమ్మం లోక్ సభ ఎంపీగా రామ సహాయం రఘురాం రెడ్డి ని గతంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో 4.67లక్షల ఆల్ టైం రికార్డు మెజారిటీని అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద గల కిట్స్ కళాశాల లోని కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మాట్లాడారు. 18 వ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఖమ్మంలోని ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



ఖమ్మం పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుంచి ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదని అన్నారు. రాష్ట్రం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎనిమిది సీట్లు అందించారని, హైదరాబాద్ మొదటి నుంచి ఎంఐఎం సోదరులు గెలుస్తారనీ తెలిపారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కంటే 1.67 శాతం అధికంగా ఓట్లు నమోదయ్యాయని అన్నారు.

బీఆర్ ఎస్, బీజేపీ ది అంతర్గత ఒప్పందం..

రాష్ట్రం లో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను పెట్టి ఓట్లు బీజేపీకి పడేలా చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అంతర్గతంగా చేసుకున్న ఒప్పందం తోనే 8 సీట్లు గెలవగలిగారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని బతికించుకుందాం..

ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలి అంటే ఈ సారి ఇండియా కూటమి కి మద్దతు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరుగుతాయి అని అన్నారు.
ఒంటరిగానే కేంద్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న బీజేపీ వారి అహంకారానికి ప్రజలు ఫుల్ స్టాప్ పెట్టారని అన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న వారు మరోసారి పునరాలోచించాలని కోరారు.

## రఘునాథపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 4:**

వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, ఎండి.బాషుమి యా. కడారి రవి, గాదె మహేందర్ రెడ్డి, కావటి భాస్కర్, కొలిపాక మల్లేష్, యాద రాములు, రంగు రాజు, ఎంపీటీసీ పేర్నెఉషా రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రామసహాయం రఘురాం రెడ్డికి ఎన్నిక సర్టిఫికెట్ ను అందజేసిన కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం /తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్)**

లోకసభ సాధారణ ఎన్నికల్లో ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా గెలిచిన రామసహాయం రఘురాం రెడ్డి కి ఎన్నిక సర్టిఫికెట్ ను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కురవిలో మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు..



**ఖమ్మం/ తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్)**

కురవి :తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహబూబాబాద్ జిల్లా కురవిలోని వీరభద్రస్వామి ఆలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. ఆయన సతీమణి పొంగులేటి మాధురి తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## బలరాముడే విజేత...

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నుండి ధృవీకరణ పత్రం ఎంపీ బలరాం నాయక్...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 4/అక్షరం న్యూస్...**

పార్లమెంట్ ఎన్నికల లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ కి సర్టిఫికెట్ అందజేసిన జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్.మహబూబాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం సాధించారు. ఈ మేరకు మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ లో గెలుపొందిన పొరిక బలరాం నాయక్ కి సర్టిఫికెట్ అందజేశారు.పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, రెవెన్యూ యంత్రాంగం, పోలీసు యంత్రాంగం,జిల్లా అధికారులకు వారి సిబ్బందికి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి, ప్రజలకి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కౌంటింగ్ అబ్జర్వర్లు ఎం ఎస్ గద్వి, రచిత్ రాజ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఏటూరునాగారం ఐ.టి.డి.ఏ పి.ఓ చిత్రా మిశ్రా, భద్రాచలం ఐ.టి.డి.ఏ పి.ఓ ప్రతీక్ జైన్,ఆర్డీవో అలివేలు, సిఇఒ నర్మద, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## గడ్డం వంశీ గెలుపొందిన సందర్భంగా సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 04(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ అభిమానులు కాంగ్రెస్ నాయకులు బాణాసంచా వేల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని గత పది సంవత్సరాల నిరీక్షణ మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని పెద్దపల్లి పార్లమెంటు మళ్లీ కాక మనవడు అభివృద్ధి చేస్తాడని ఇన్ని రోజుల నిరీక్షణ ఇప్పుడు నెరవేరిందని అన్నారు తప్పకుండా ఓదెల మండల అభివృద్ధి కోసం ఎంపీ తోటి మాట్లాడి అభివృద్ధి చేసే విషయంలో తప్పకుండా ముందు ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడకుంట చిన్నస్వామి అల్లం సతీష్ తీర్థాల వీరన్న గడిగొప్పుల సంతోష్ మినుగు సతీష్ శ్రీనివాస్ గౌడ్ లక్ష్మణ్ తో పాటు వాటి కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 4:**

సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో గతంలో కన్నా రెట్టింపు ఎంపీ సీట్లు సాధించినందుకు గాను, ఓట్ల శాతం గణనీయంగా పెరిగినందుకు బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ అధ్యక్షతన బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, కల్పగూరి ప్రభాకర్,మంద వెంకటేశం, మర్కాల వెంకట్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిలు దైతల రంజిత్,సల్ల వాసుదేవ రెడ్డి, గాదె ఉపేందర్, ధ్యావర రాజు,బొల్ల రాజ్ కుమార్,అఖిల్,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షకు పైగా మెజారిటీతో గడ్డం వంశీకృష్ణను గెలిపించుకుని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్**



**జ్యోతి నగర్ జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఈ నెల 13వ తారీకున జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో భాగంగా పెద్ద పెల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ మంగళవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో లక్ష 32 వేల ఓట్లకు పైగా సుమారుగా లక్ష మెజారిటీతో భారీ విజయాన్ని నమోదు చేశారు. మొదటి రౌండ్ మినహా అన్ని రౌండ్లలో గడ్డం వంశి తన సమీప ప్రత్యర్థి బిజెపి గోమాస శ్రీనివాస్ పై మెజార్టీ సాధిస్తూ వచ్చారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూలి
రామగుండం నియోజకవర్గ నుండే కాకుండా లిగౌరవ మంత్రి వర్యులు శ్రీధర్ బాబులి నేతృత్వంలో లిగౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలి దిశా నిర్దేశంలో మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, ధర్మపురి, మంథని, పెద్దపెల్లి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేసినటువంటి సందర్భంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి ఇటు సింగరేణి కార్మికులు అటు ఎన్టిపిసి కార్మికులు కార్మిక క్షేత్రంలో ఉన్న కార్మికులందరూ అలాగే నియోజకవర్గంలో ఉన్న కర్షకులు వ్యాపారస్తులు విద్యార్థులు రైతులు ప్రతి ఒక్కరూ సహకరించడం వల్లే ఇవాళ ముందస్తుగా అనుకున్న విధంగానే లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటించిన సందర్భంలో ఇవ్వాలా లక్షకు పైగా సుమారుగా 1,31364 పైచిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు గడ్డం వంశీకృష్ణ గారిని రికార్డు స్థాయి భారీ మెజారిటీతో గెలిపించుకున్నామని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రామగుండం నియోజకవర్గం ప్రజలతో పాటు పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రజలందరికీ గడ్డం వంశీకృష్ణ గారిని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించినటువంటి సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అలాగే మా మీద మరింత బాధ్యత పెరిగినదని రాబోయే రోజుల్లో తప్పకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రజాభివృద్ధి కోసం ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడతామని జోడేడ్ల బండిల పని చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. అనంతరం గెలుపు విజయాన్ని ప్రకటించగానే చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ భారీ విజయంతో పెద్దపెల్లి ఎంపీగా గెలిచిన వంశీకృష్ణ గారిని అభినందిస్తూ విజయ నాదంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య గెలుపు ఉత్సవాలను జరుపుకోవడం జరిగినది. అలాగే కాంగ్రెస్ పార్టీ పెద్ద పెల్లి ఎంపీ అభ్యర్థి గౌరవ గడ్డం వంశీకృష్ణ భారీ విజయంతో గెలిచినటువంటి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా విజయోత్సవాలు జరుపుకుంటు టపాకాయలు పేలుస్తూ స్వీట్ పంపిణీ చేసుకుంటూ ఒకరినొకరు అభినందించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు లక్ష్మణ్ విజయ రమణారావు వినోద్ వివేక్ తో పాటు మహంకాళి స్వామి బొంతల రాజేష్ పాత పెల్లి ల్లయ్య కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి....

















ఖమ్మం/ తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్)

పార్లమెంట్ ఎన్నికలలో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లెక్కింపు కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధులు, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, లెక్కింపు పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ లు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో చేసిన ఏర్పాట్లతో ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూంలు తెరవడం, కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంట వెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్లో చేపట్టారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ, వెంట వెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ, ఫలితాలు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. మొత్తం 35 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 20 రౌండ్లలో, పాలేరు 21 రౌండ్లు, వైరా 18 రౌండ్లు, మధిర 19 రౌండ్లు, సత్తుపల్లి 21 రౌండ్లు, అశ్వారావుపేట 13 రౌండ్లు, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ 18 రౌండ్లలో, పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డి కి పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 766929 ఓట్లు రాగా, రెండవ స్థానంలో నిలిచిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నామా నాగేశ్వరరావు కి 299082 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి 467847 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందిన రామసహాయం రఘురాం రెడ్డికి పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో పని చేసిన అధికారులు, సిబ్బందిని రిటర్నింగ్ అధికారి అభినందించారు.

## ప్రజలారా.. మీ రుణం తీర్చుకుంటా..

### ఖమ్మం ఎంపీగా భారీ విజయం తర్వాత రఘురాం రెడ్డి





ఖమ్మం/తల్లాడ జూన్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఉభయ జిల్లాల ప్రజలు ఎంతో ఆదరించి.. గొప్ప విజయాన్ని అందించారని, కచ్చితంగా విశేష సేవలతో ప్రజల రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద గల కిట్స్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్ర ఆవరణలో మీడియాతో మాట్లాడారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంతో కష్ట పడ్డారని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజలు తనను ఎంతో విశ్వసించి 4,67,847 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపునిచ్చారని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేసుకుంటానని అన్నారు. వారి కష్టాన్ని ఎప్పుడూ మరువనని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తన ఈ విజయానికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు

## కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

### బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ గెలుపు

హైదరాబాద్,జూన్4(అక్షరం న్యూస్):

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణెళిష్ విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ ఘన విజయం సాధించారు. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన పెద్ద కుమార్తె లాస్య నందిత బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. దీంతో బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీగణెళిశ్ తరవాత కాంగ్రెస్‌లో చేరి గెలిచారు.

## గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం

### రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు

గాంధీనగర్,జూన్4: ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

## బెంగాల్‌లో మమతా బెనర్జీ దే హవా

### బీజేపీ హవాకు దీదీ అడ్డుకట్ట

### ఏకపక్షంగా దూసుకుపోతున్న తృణమూల్ కాంగ్రెస్

న్యూఢిల్లీ,జూన్4 పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ దూసుకుపోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా.. అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం కమలదళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేకపోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా పైపెచ్చు మరో సీటు పెంచుకుని టీఎంసీ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల అనంతరం, రాష్ట్రంలో అల్లర్లు రేగాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందు సందేశ్‌కాలి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇది టీఎంసీని దెబ్బతీస్తుందని అనుకున్నారు. కానీ, ఆ తర్వాత ఘటన గురించి భిన్నమైన వాస్తవాలు ముందుకు వచ్చాయి. దీదీ ఎప్పటిలాగే తన హవాను కొనసాగించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ టీఎంసీ తన మార్క్ రిజల్ట్‌ను తెచ్చుకునే అవకాశాలు ఉన్నట్టు ఫలితాల సరళి ద్వారా తెలుస్తున్నది. దీంతో ఫైర్ బ్రాండ్ దీదీని అడ్డుకోవడం అంత సులువు కాదని, స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా ఆమె జైత్రయాత్ర కొనసాగిస్తారనే అంచనాలు వస్తున్నాయి.

## లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

### అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం

### విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం

### లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన



హైదరాబాద్,జూన్4(అక్షరం న్యూస్):

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

## ఎమ్మెల్యే కాబోయే ఎంపి అయిన వంశీ... ఓట్లు సాధించడంలో తండ్రిని మించిన తనయుడు

జ్యోతి నగర్ జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో విజయదుందుబి మోగించిన గడ్డం వంశీ తండ్రిని మించిన తనయుడుగా నిలిచారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం జరిగిన ఎన్నికల్లో మంగళవారం ఓట్లు లెక్కించిన అనంతరం గడ్డం వంశి కి నాలుగు లక్షల 75 వేల 587 ఓట్లు రాగా సమీప బిజెపి ప్రత్యర్థి గోమాస శ్రీనివాస్ కు మూడు లక్షల 4423 ఓట్లు వచ్చాయి భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు 1, 93, 350 ఓట్లు వచ్చాయి. సుమారు లక్ష 30 వేల కోట్ల మెజారిటీతో విజయం సాధించారు అయితే 2009లో మొదటిసారి పోటీ చేసిన గడ్డం వివేక్ మూడు లక్షల 13 వేల348 ఓట్లు సాధించి తన సమీప ప్రత్యర్థి గోమాస శ్రీనివాస్ పై 95 వేల మెజార్టీ సాధించారు. తొలిసారి పోటీ చేసిన గడ్డం వివేక్ గడ్డం వంశీ రెండుసార్లు గోమాస శ్రీనివాస్ పై విజయం సాధించడం విశేషం అయితే 2009లో గోమాత శ్రీనివాస్ టిఆర్ఎస్ తరఫున పోటీ చేశారు 2024 లో జరిగిన ఎన్నికల్లో గోమాస శ్రీనివాస్ బిజెపి తరఫున పోటీ చేశారు. వంశీ భారీ మెజార్టీ సాధించి తండ్రిని మించి న తనయుడిగా రికార్డులు సృష్టించాడు. ఇంకా చిత్రమైన విషయం ఏంటంటే 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. అదే సమయంలో పార్లమెంటుకు గడ్డం వివేక్ పోటీ చేయాలని అనుకున్నారు అయితే చెన్నూరు నియోజకవర్గం నుంచి అనేకమంది అభిప్రాయం మేరకు కోరిక మేరకు అసెంబ్లీ బర్లో దిగి సమీప ప్రత్యర్థి బాల్క సుమన్ పై విజయం సాధించారు. 2014లో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో బాల్క సుమన్ టిఆర్ఎస్ తరఫున పోటీ చేసి గడ్డం వివేక్ ను ఓడించారు. 2023లో చెన్నూరు అసెంబ్లీలో తిరిగి బాల్క సుమన్ ను ఓడించి గడ్డం వివేక్ ప్రతీకారం తీర్చుకున్నారు. ఇది ఇలా ఉంటే 2019లో టిఆర్ఎస్ లో ఉన్నా గడ్డం వివేక్ కు టిక్కెట్ ఇవ్వకూడదని అప్పటి ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్ బాల్క సుమన్ తదితరులు కేసిఆర్ కు ఫిర్యాదు చేశారు. దాంతో కొప్పులు ఈశ్వర్ ని కూడా ఓడించాలని గడ్డం వివేక్ నిర్ణయించుకున్నారు. అయితే అవకాశం ఈసారి అతని కొడుకు వచ్చింది. ప్రస్తుతం మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తరఫున కొప్పుల ఈశ్వర్ పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు. కాగా గడ్డం వివేక్ తండ్రి వంశీ తాత అయిన గడ్డం వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 1989, 91, 96 లో విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసిన ఆయన 1996, 99 లో టిడిపి అభ్యర్థి చెలిమిడ సుగుణ కుమారి చేతిలో ఓడిపోయారు. తిరిగి 2004లో వెంకటస్వామి మరోసారి విజయం సాధించారు.



## అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వము...

- అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం...
- అసమానతలు లేని సమాజం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఎల్లంకి లక్ష్మీనారాయణ...
- కట్టెబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు...



మహబూబాబాద్ /గార్ల /జూన్ 4/అక్షరం న్యూస్...

మనిషిని, మనిషి దోపిడీ చెయ్యని సమసమాజ నిర్మాణం కోసం, ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రశ్నించే తత్వాన్ని నేర్పి, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ, అసమానతలు లేని సమసమాజం కోసం తుది శ్వాస వరకు పోరాడిన ఎల్లంకి లక్ష్మీనారాయణ ఆశయాలను సాధించుకుందామని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు అమరుడు ఎల్లంకి లక్ష్మీనారాయణ 4వ వర్ధంతి సిపిఐ పార్టీ గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ, ఘన నివాళి అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మిక వర్గం కోసం, పేద ప్రజల కోసం, తన జీవితాన్ని అంకితం చేసి పోరాడిన ఎల్లంకి లక్ష్మీనారాయణ త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధన కోసం నేటి తరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు కృషిచేయాలన్నారు. మాలిదశ తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలబడి పోరాడినారని, రైతు కూలీల కొరకు ఉద్యమించాడని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు దార్ల నాగేష్, సింగు రమేష్, సుధాకర్ రెడ్డి, సిరిమర్తి నాగరాజు, ఎల్లంకి లాలు, వెంకటనర్సమ్మ, సరిత, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గెలుపు తో చొప్పదండి లో బీజేపీ సంబరాలు

- బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో
- సంబరాలు చేసుకుని, స్వీట్లు పంచిన బీజేపీ నాయకులు



చొప్పదండి/ కరీంనగర్,జూన్ 04 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బండి సంజయ్ కుమార్ గారు గెలుపొందడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బాణాసంచ కాల్చుతూ, నృత్యం చేస్తూ, స్వీట్లు పంపిణీ చేసి బిజెపి పట్టణ కార్యకర్తలు అందరూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ బండి సంజయ్ గారికి పట్టణంలో సుమారు 6000 ఓట్లు వేసి బండి సంజయ్ గారి గెలుపుకు సహకరించిన పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెపురీ సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండెటి వెంకటరమణ, మంచికట్ల మల్లేష్, జీట్ట కుమార్, మంద శ్రీరామ్, చల్లా అనూష్, తాడురి శివ,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు అనుకారి సాయికృష్ణ, సిరిపురం గంగారాం,మేడిచలిమి చంద్రయ్య పుదరి మధు, బీజేపీ దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు వడ్లూరి సుధాకర్, బోల్లం లక్ష్మీకాంతం,అనుమాండ్ల కోటేష్, ఎలిగెటి వికాస్, కొక్కుల ప్రనిత్, రాజేందర్, స్వర్గం కళ్యాణ్, దండే సురేష్, రంజిత్,పవన్, రాజు, వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో రికార్డ్ స్థాయి ఓట్లు సాధించిన కమలం.. బిజెపి శ్రేణుల్లో సంబరాలు

జ్యోతి నగర్ జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా కని విని ఎరగని రీతి లో భారతీయ జనతా పార్టీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు సాధించింది. బిజెపి అభ్యర్థి గోమాత శ్రీనివాస్ ఓడిపోయినప్పటికీ మూడు లక్షల 44 వేల 223 ఓట్లు సాధించారు 2019లో చివరి క్షణంలో టికెట్ ఖరారైన సోగాల కుమార్ 92, 000 ఓట్లు సాధించగా ఈసారి ఎన్నికల్లో 2, 58 వేల ఓట్లు అత్యధికంగా సాధించారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో మూడు నాలుగు స్థానంలో నిలిచే ఈసారి ద్వితీయ స్థానానికి చేరుకున్నది నియోజకవర్గ మొత్తం నరేంద్ర మోడీ హవా కనిపించింది దానికి తోడు నేతకాని ఓట్లు భారీ ఎత్తున రావడం మాదిగల ఓట్లు కూడా తోడవడంతో భారీ ఎత్తున బిజెపి ఓట్లు కైవసం చేసుకుంది., 1998లో ఆనాటి బిజెపి అభ్యర్థి స్థానికుడైన హాస్పిటల్ లింగయ్య 1, 52, 000 ఓట్లు సాధించి రికార్డు సృష్టించారు ఆ తర్వాత జరిగిన అనేక ఎన్నికల్లో లక్ష ఓట్లు కూడా దాటలేదు బిజెపి. 26 సంవత్సరాల తర్వాత మళ్లీ బిజెపి లక్ష ఓట్లు దాటి మూడు లక్షల 44 వేల కోట్లు సాధించడం బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# శిథిలావస్థలో పాఠశాల భవనం...

- భయం, భయంగా బడికి...
- పెచ్చులుడుతున్న పాఠశాల పై కప్పులు...
- పట్టించుకోని అధికారులు...
- చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్న విద్యాశాఖ అధికారులు...
- శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చివేసి, నూతన భవన నిర్మాణం చేపట్టాలి...









మహబూబాబాద్ /గార్ల /జూన్ 4/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ భవనం కూలిపోయే ప్రమాదం ఉంది. వెంటనే పాఠశాల భవనంపై అధికారులు దృష్టి సారించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చివేసి, నూతన భవన నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పాఠశాల భవనం అత్యంత దారుణంగా ఉంది. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగిన తరువాత జాగ్రత్తలు తీసుకునే కన్నా, ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలనీ విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు విన్నవించుకుంటున్నారు. గోడల పై కప్పు యొక్క పై పొరలు పడిపోయి విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉన్నప్పటికో విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం పై ప్రజలు




ఆగ్రహిస్తున్నారు. పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలో ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు అని స్థానిక ప్రజలు కోరుతున్నారు. 1991 వ సంవత్సరంలో నిర్మించిన పాఠశాల భవనం కూలిపోయి, ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ విద్యాశాఖ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు పిల్లలను పంపాలంటే భయం వేస్తుందని, ఏ సమయం లో ప్రమాదం జరుగుతుందోనని అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పిల్లలను బడికి పంపుతున్నామని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విద్య సంవత్సరం పాఠశాల ప్రారంభం లోపే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చివేసి, ప్రమాదం నుండి విద్యార్థులను కాపాడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా అధికారులు కృషి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ నిధుల కేటాయింపులో కోత విధించి నిర్వీర్య పరుస్తున్న పాలకులు...

- ఉపాధి హామీ పథకంలో సౌకర్యాలు నిల్...
- ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలి...
- బిల్లుల చెల్లింపులో ఆధార్ కార్డు లింక్ తో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు...
- కొత్తగా పని అడిగిన వారికీ జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉన్నవారిని తీసివేస్తున్నారు...
- రోజు కూలి 600/- కు పెంచి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలి...
- న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 5 వ తారీఖున జరిగే ధర్నాను విజయవంతం చేయండి...
- తుడుం వీరభద్రం,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు...



మహబూబాబాద్ /గార్ల /జూన్ 4/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్మికులతో అఖిలభారత రైతుకూలి సంఘం మండల అధ్యక్షులు రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ, వలస కూలీలను నివారించే లక్ష్యంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. కానీ పాలకులు ఈ పథకానికి తగినన్ని నిధులు కేటాయించకుండా ఏటేటా నిధులో కోత విధించి నిర్వీర్యపరుస్తూ క్రమంగా ఈ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. కొత్తగా పని అడిగిన వారికి జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉన్నవారిని తీసివేస్తున్నారని చేసిన పనికి బిల్లులు చెల్లింపులలో వారాల తరబడి నెలల తరబడి తీవ్రంగా జాప్యం జరుగుతుందని, బిల్లుల చెల్లింపులో ఆధార్ కార్డు లింక్ చేయడం సైట్ ఓపెన్ కావడం లేదని సాకుతో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రదేశంలో కనీస మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదని, రోజు కూలి 600/-కు పెంచి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వారానికి ఒకసారి బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని పని ప్రాంతంలో గడ్డపారులు,పారలు,టెంటు, మెడికల్ కిట్టు సౌకర్యాలు కల్పించాలన్నారు.పని ప్రదేశం దూరం అయితే అదనంగా ఆటో చార్జీలు ఇవ్వాలని, మేట్లకు గౌరవ వేతనం యివ్వాలని, ఈ పథకాన్ని పటిష్టపరిచి సక్రమంగా అమలు చేయాలంటే తగిన నిధులు కేటాయించాలని, లోపాలను సరిచేసి రోజు కూలి పని దినాలను పెంచాల్సి అవసరం ఉందని,ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు తగిన కేటాయింపులు, సౌకర్యాలు సాధించుకునేందుకు ఉపాధి కార్మికులు రేపు జరిగే ధర్నాలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరావు ,శేషు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఆర్.ఆర్. ఘనవిజయాన్ని అందించిన జిల్లా ప్రజలకు అభినందనలు

**జిల్లా అభివృద్ధికి నూతన ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి**
**సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి : ఎస్.కె.సాబీర్ పాషా**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.04/అక్షరం న్యూస్:

ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రి జిల్లాల పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డ్, మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్లకు ఘనవిజయాన్ని అందించిన భద్రాద్రి జిల్లా ప్రజలకు, వీరి గెలుపుకోసం కృషిచిసిన మిత్ర పక్షాల నాయకులకు, కార్యకర్తలకు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అభినందనలు తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాల్లో సిపిఐ మద్దతుతో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఊహించేందేనని, అయినప్పటికీ కేంద్రంలో ఇండియా కూటమికి అధికారం దక్కపోవడం బాధాకరమన్నారు. దేశంలో ప్రమాద గంటికలు మ్రోగాయాయని, ప్రజాస్వామ్యానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత పెనుముప్పువాటిల్లే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని, ఈ పరిస్థితులను ఎదుర్కొని దేశాన్ని కాపాడుకునేందుకు కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. నూతనంగా ఎంపీలుగా గెలుపొందిన వారు జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని, చట్టసభలో జిల్లా ప్రజల గొంతుక వినిపించాలని కోరారు.

## విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న తోకల శ్రీనివాస్‌రెడ్డి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 04 / అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచుకొని గెలుపు సంబరాల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్దన్, రావుల భాస్కర్, ఎన్ను శ్రీనివా స్ రెడ్డి, మజర్, శివ, బబ్లు, పొప్పట్,జబ్బర్, పాషా, గణేష్, అనీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో బీజేపీ శ్రేణుల సంబరాలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 04 / అక్షరం న్యూస్ : మణికొండ మట్టిచెట్టు సర్కిల్ వద్ద కేంద్రంలో బీజేపి అత్యధిక మెజార్టీ సాధించి గెలుపొందడం, చేవెళ్ళ పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించిన సందర్భంగా బీజేపి శ్రేణులు అభిమానులు, టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు, బీరప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, అంజన్ కుమార్, సిద్దప్ప, రాఘవ రెడ్డి, యాదయ్య, వేణు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ సారి బీజేపీ గెలుపొందడం సంతోషంగా ఉంది : వై.శ్రీధర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 04 / అక్షరం న్యూస్ : మూడవ సారి బీజేపీ పార్టీ అధికారం చేపట్టడంతో పాటు చేవెళ్ల పార్లమెంట్‌లో బీజేపీ జెండా గెలుపొందడం సంతోషంగా ఉందని అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జీ.బాబురావులు అన్నారు. చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అఖండ మెజారితో విజయం సాధించిన సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు జీ.బాబురావు ఆద్వర్యంలో అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ నేతృత్వంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం చారిత్రాత్మకమైన విజయం అన్నారు. కొండకు అండగా ఉండి ఓటు వేసి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రవీందర్, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఈ.వేణు, రఘుమా రెడ్డి, స్వామి, పెంటయ్య, లక్ష్మీ నారాయణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగూడలో పురాతన భవనం కూల్చివేసిన రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 04 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పురాతన ఇళ్ల గురించి సమాచారం అందించాలని సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాన్ని గుర్తించి అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంకా సర్కిల్‌లో ఉన్న పురాతన ఇళ్ల గురించి తెలుసుకుంటున్నామని, ప్రజలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని, చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# బలరాముడికే పట్టం కట్టిన మానుకోట ఓటర్లు

- 340159 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన బలరాం నాయక్
- పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో స్పష్టమైన మెజార్టీ కనబరిచిన కాంగ్రెస్ అభ్యర్థి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 4/ అక్షరం న్యూస్ : మహబూబాద్ పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరామ నాయక్ సాధించి సరికొత్త రికార్డును సృష్టించారు. తన సమీప అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీ మాలోత్ కవితపై 3 40159 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన నాటి నుండి బలరాం నాయక్ కి గెలుపు అవకాశాలు ఉన్నాయని స్పష్టమైన సంకేతాలు ఉన్నప్పటికీ గత నెల 13వ తారీకు జరిగిన ఎన్నికలలో కమలం పార్టీ అభ్యర్థి అజ్మీర సీతారామ నాయక్ కనీస ప్రభావాన్ని కూడా చూపకపోవడంతో సిట్టింగ్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవితా పై బలరాం నాయక్ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2009లో మహబూబాబాద్ పార్లమెంటు నియోజక వర్గం ఏర్పడగా ఇప్పటివరకు జరిగిన నాలుగు పార్లమెంట్ ఎన్నికలలో ఈ ఎన్నికలలో బలరాం నాయక్ సాధించిన 340159 మెజార్టీ ఏ అత్యధిక మెజార్టీ కావడం విశేషం. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ సీట్ల గాను11,01,030 పోలుకాగా మహబూబాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. ప్రతి అసెంబ్లీ నియోజవర్గానికి 14 టేబుల్ ల చొప్పున మొత్తం 98 టేబుల్లను ఏర్పాటు చేసి ప్రతి రౌండ్ కి 98 ఈవీఎంల లెక్కించగా ఒక నర్సంపేట నియోజకవర్గం లో మాత్రమే 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు కొనసాగింది. కౌంటింగ్ ప్రక్రియ మొదలైన క్షణం నుండే ప్రతి రౌండ్లో ఆదిపత్యాన్ని ప్రదర్శించిన బలరాం నాయక్ ఏ రౌండ్ లోను ప్రత్యర్థులకు అవకాశాన్ని ఇవ్వలేదు.

### వామపక్ష మద్దతుతోనే భారీ మెజార్టీ...

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బలరామ నాయక్ కి వామపక్షాల మద్దతు బాగా కలిసి వచ్చిందని చెప్పాలి. ప్రధానంగా భద్రాచలం పినపాక ఇల్లందు నర్సంపేట నియోజకవర్గం సిపిఎం సిపిఐ బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉండటంతో బలరాం నాయక్ కి భారీ మెజార్టీ ఎన్నికల్లో వచ్చిందని స్పష్టమవుతుంది. ఏదైతే మానుకోటలో మతోన్మాదులను అడుగుపెట్టనివ్వం అన్న కమ్యూనిస్టుల శబ్దం బలరాం నాయక్ గెలుపుతో సంపూర్ణమైందని వామపక్ష అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలను నిర్వహించారు. బలరాం నాయక్ కి ప్రధానార్చరుగా పేరుపొందిన భోగాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సంబరాలను నిర్వహించారు.

# రంపచోడవరంలో సత్తా చాటిన సిపిఎం..

**అరకు పార్లమెంట్ పరిధిలో లక్ష పైచిలుకు ఓట్లను సాధించిన మార్క్సిస్టు పార్టీ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 4/ అక్షరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలలో అరకు పార్లమెంటు తోపాటు రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం సిపిఎం సత్తా చాటింది. అరకు పార్లమెంటు స్థానం నుండి సిపిఐఎం అభ్యర్థిగా పోటీ చేసిన అప్పలనరసు 1,14,500 ఓట్లు సాధించి ఏజెన్సీ మన్య ప్రాంత ప్రజల గుండెల్లో ఎర్రజెండా శాశ్వతంగా నిలుస్తుందని రుజువు చేశారు. అదేవిధంగా అరకు పార్లమెంటు నియోజవర్గంలోని అంతర్భాగమైన రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం లో సైతం సిపిఐ ఎం అభ్యర్థి లోత రామారావు 22 వేల ఓట్లను సాధించి సత్తా చాటారు. ప్రధానంగా పూర్వపు భద్రాచలం నియోజకవర్గంలోని అంతర్భాగంగా ఉన్నటువంటి చింతూరు వి ఆర్ పురం కూనవరం ఎట్టపాక మండలాలలో సిపిఎం తన పట్టు నిలుపుకుంది. ఎన్నికల సందర్భంగా అధికార ప్రతిపక్ష పార్టీలు భారీగా డబ్బులను ఎదజల్లి, కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినప్పటికీ సిపిఎం పార్టీ తన ఓటు బ్యాంకు ని నిలుపుకోవడంతో మరోసారి ఏజెన్సీలో ఎర్రజెండా ప్రతిష్ట నిలబడింది. ముంపు మండలాలలో పార్టీ చేసిన ప్రజాపోరాటాలు ప్రధానంగా పోలవరం నిర్వాసితుల పక్షాన చేసిన పోరాటాలతో పాటు తునికాకు కార్మిక కర్షక పోరాటాలు ఫలితంగా ఇంతటి డబ్బు ప్రవాహం కూడా ప్రజా పునాది చెక్కుచెదరలేదని స్పష్టమవుతుంది. 2019 అసెంబ్లీ ఎన్నికలలో రంపచోడవరం సిపిఎం అభ్యర్థిగా అమర జీవిస్తున్న రాజయ్య పోటీ చేసి ఓటమిపాలైన విషయం తెలిసిందే. కరోనా కారణంతో సున్నం రాజయ్య విఆర్ పురం మండల సీనియర్ నాయకులు శరమయ్యే కూడా మృతి చెందిన విషయం తెలిసిందే. బూర్జవ రాజకీయాల ప్రభావంతో కొంతమంది పార్టీని వీడినప్పటికీ చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు పోరాట ప్రతిమను చూపించారని వాముపక్ష అభిమానులు అభిప్రాయపడుతున్నారు.



# తెలంగాణ టిడిపిలో జోష్ నింపిన ఆంధ్ర ఫలితాలు

**కూటమి గెలుపుతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 4 /అక్షరం న్యూస్ : అన్ని సర్వేలను తలకిందులు చేస్తూ ఆంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ తెలుగుదేశం కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొంది. గత నెల 13వ తారీకు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి అఖండ విజయాన్ని సాధించి అధికార వైసీపీని మట్టి కరిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేయడంతో భద్రాచలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు భవిష్యత్తుకి ఓటు వేశారని అందులో భాగంగానే కూటమి ఎవరు ఊహించని అద్భుత విజయాన్ని సాధించిందని అన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖున తెలుగువారి ఆత్మగౌరానికి ప్రత్యేకగా నిలిచిన నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంతో పాటు కేంద్రంలో కూడా కీలక భూమిక పోషించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల సైకో పాలనకు చరమగీతం పాడెందుకు టిడిపి జనసేన బిజెపి కూటమి రాజకీయ ఎత్తుగడలో భాగంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఐక్యంగా పనిచేసే తెలుగు వారి ఆత్మ గౌరవం నిలబెట్టారని ఈ విజయంతో ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కూడా సంబరాలు జరుపుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ చెట్టపాక మండల తెలుగుదేశం నాయకులు ముప్వ శ్రీనివాస్ భద్రాచలం తెలుగుదేశ నాయకులు సురేష్ కుమార్ కుంచాల రాజారాం తాళ్లూరు చిట్టిబాబు అభినంది శ్రీనివాసరావు కోనేరు రాము తో పాటు తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణములో బిజెపి నాయకుల సంబరాలు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 4 (అక్షరం న్యూస్): పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలో బిజెపి మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కాబోతున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ రెండవసారి రెండు లక్షల 20 వేల పైచిలుకు ఓట్ల అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా సిరిసిల్ల పట్టణం గాంధీ చౌక్ లో పట్టణ బిజెపి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ బండి సంజయ్ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన బిజెపి కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తో పాటు పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ యాదవ్, పత్తిపాక సురేష్, కొండ నరేష్, ఎనగంటి నరేష్, గాజుల సదానందం, మోర శ్రీహరి, ఎర్రం విజయ్ భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు గెలుపు సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 04 / అక్షరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నేతత్వంలో కూటమి భారీ సంఖ్యలో విజయం సాధించడంతో చంద్రబాబు నాయుడు అభిమానులు తెలంగాణలో సంబరాలు జరుపుకున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గ నగర్ చౌరస్తా వద్ద చంద్రబాబునాయుడు అభిమానులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సంబరాల్లో ఎస్ వెంకటేష్, కృష్ణ గౌడ్, తిరుమల, వెంకటేష్ గౌడ్, మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, కాశి గారి యాదగిరి, యంజల మహేష్ రాజ్, బండారి యాదగిరి, కరుణాకర్ గౌడ్, శేఖర్ గౌడ్, దొంత రాజు, శేఖర్ గౌడ్, ఉస్కెమూరు విజయకుమార్, చిరంజీవి, ప్రభాకర్ గౌడ్, వెంకటరమణ, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.





# నెరవేరనున్న చంద్రబాబు శపథం

## సిఎంగానే అసెంబ్లీకి అడుగుపెట్టనున్న బాబు




అమరావతి,జూన్4(అక్షరం న్యూస్)

దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ఓ విజన్ ఉన్న నాయకుడుగా పేరు తెచ్చుకున్నారు.. అభివృద్ధి అజెండాతో ముందుకెళ్లే చంద్రబాబు సీఎం కావాలని ఏపీ ప్రజలు సంకల్పించు కున్నారు. 2014లో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ప్రజాపాలన అందించడంలో విఫలమైంది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి రాష్ట్రాన్ని జగన్ భ్రష్టు పట్టించారు. అంతేకాక ప్రతిపక్షనేత చంద్రబాబుపై కక్షకట్టింది. కేసులు పెట్టి జైల్లో తోసింది. ప్రతి అంశంలోనూ చంద్రబాబును ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. చివరకు వైసీపీ అరాచకాలకు విసుగుచెందిన చంద్రబాబు.. తాను సీఎంగానే అసెంబ్లీలో అడుగు పెడతానంటూ శపథం చేశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో చంద్రబాబు శపథం నెరవేరింది. చంద్రబాబు నాయుడు సీఎంగానే అసెంబ్లీకి వస్తానంటూ శపథం చేసిన సమయంలో ఎంతోమంది ఎగతాళి చేశారు. చంద్రబాబు మరోసారి సీఎం అయ్యే అవకాశం లేదంటూ హేళన చేశారు. వాటన్నింటిని టీడీపీ అధినేత పట్టించుకోలేదు. ప్రజలనే నమ్ముకుని.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. బాబుపై విశ్వాసం ఉంచిన ప్రజలు భారీ మెజార్టీతో తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తీసుకువచ్చారు. తనకు సంబంధంలేని కేసుల్లో ఇరికించి చంద్రబాబును జగన్ జైల్లో పెట్టించినా కుంగిపోలేదు. ప్రజలపై విశ్వాసంతో ముందుకెళ్లారు. కేసులకు బెదిరిపోనని.. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయలేదు. అసెంబ్లీలో చంద్రబాబు నాయుడిని వైసీపీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారు. ప్రజాసమస్యలపై చర్చించేందుకు ప్రయత్నించినప్పుడల్లా.. వైసీపీ ఎమ్మెల్యేలు హేళనచేస్తూ మాట్లాడేవాళ్లు. తమకు మెజార్టీ ఉందనే అహంకారంతో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రవర్తించారు. సీఎం స్థాయిలో జగన్ ప్రతిపక్షనేతకు తగిన గౌరవం ఇవ్వలేదు. అయినప్పటికీ అన్ని అవమానాలను భరించిన చంద్రబాబు.. 2024లో సీఎంగా అసెంబ్లీలో అడుగుపెడతానంటూ సవాలు విసిరారు. శపథానికి తగినట్లు ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి 150కి పైగా సీట్లలో విజయం సాధించింది.

# మంత్రులంతా ఓటమి దిశగా పయనం

- కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయిన రోజా
- ఓటమిని అంగీకరిస్తూ పోస్ట్ ..రోజా

అమరావతి,జూన్4అక్షరం న్యూస్)

ఏపీలో వన్‌సైడెడ్‌గా కూటమి అభ్యర్థులు విజయం దిశగా దూసుకుపోతున్న వేళ వైసిపి శ్రేణుల్లో నిసతేజం ఆవరించింది. దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి క్లీన్ స్వీప్ దిశగా వెళ్తోంది. ఇదిలా ఉంటే.. వైసీపీ మంత్రులు పోటీ చేస్తోన్న నియోజకవర్గాల్లో.. ఆ పార్టీకి పరాభవం ఎదురైంది. అందరు మంత్రులు ఓటమికి అంచున ఉన్నారు. ఇక నగరిలో మంత్రి ఆర్‌కే రోజా తన సమీప టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాశ్‌పై ఓటమికి చేరువగా రెండో స్థానానికి పరిమితమైంది. టీడీపీ అభ్యర్థి ముందంజలో ఉండగా.. రోజా ఓటమి దిశగా పయనిస్తున్నట్టు ట్రెండ్స్ చెబుతున్నాయి. ఈ తరుణంలో రోజా తన ఓటమిని అంగీకరిస్తూ.. ఎక్స్ వేదికగా ఫలితాలపై ఆసక్తికర ట్వీట్ చేశారు. చిరునవ్వులు చిందిస్తున్న తన ఫోటోను పంచుకుంటూ.. 'భయాన్ని విశ్వాసంగా ఎదురు దెబ్బలను మెట్లుగా.. మన్నింపులను నిర్ణయాలుగా.. తప్పులను పాఠంగా నేర్చుకుని, మార్చుకునే వాళ్లే శక్తిమంతమైన వ్యక్తులుగా మారతారు' అంటూ ఆ ఫోటోకి క్యాప్షన్ ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

రెండు రౌండ్లు పూర్తవగానే రోజా ఇంటి బాట పట్టారు. వైసీపీలో ఎగిరెగిరి పడిన నేతల్లో రోజా ఒకరు. ఆమె నోటికి ఎవరైనా భయపడాల్సిందే. నియోజకవర్గానికి చేసిందేమీ లేదు కానీ పార్టీకి మాత్రం అన్నీ తానయ్యారు. అంటే పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కాదు. అధినేత జగన్‌పై ఏ చిన్న విమర్శ వచ్చినా విరుచుకుపడటంలో.. మీడియా ముందు ప్రత్యక్షమై నోటికి పనిచెప్పే నేతల్లో కొడాలి నాని తర్వాత స్థానం రోజాదే. అలాంటి రోజా ఓటమి ముందుగానే ఫిక్స్ అయిపోయింది. ఆమెకసలు సీటే ఇవ్వొద్దని వైసీపీ నేతలంతా అధినేత వద్ద నెత్తీ నోరు కొట్టుకున్నారు. ఎవరి మాటా వినకుండా రోజాకు టికెట్ కేటాయించారు. ఇంకేముంది? అసలే టీడీపీ హవా పెద్ద ఎత్తున వీస్తోంది. పైగా రోజాకు సొంత పార్టీ నుంచి కూడా ఏ మాత్రం బలం లేదు. అంతా వ్యతిరేకమే. జే ట్యాక్స్ మాదిరిగా తన నియోజకవర్గమైన నగరిలో రోజా ట్యాక్స్ పెట్టారు. పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. దందాలకు హద్దు లేకుండా పోయింది. అధికారం రోజాది.. పెత్తనం ఆమె అన్నలది. ఎన్ని ఆరోపణలు వెళ్లినా అధిష్టానం కూడా పట్టించుకోలేదు. రోజా విషయంలో కన్నెర్ర చేయలేదు. వెరసి రోజా దారుణ పరాజయం మూటగట్టుకున్నారు. దీంతో ఇక రోజా రాజకీయం జీవితం అయిపోయినట్టేనని చర్చ మొదలయ్యింది. వైసీపీ పరిస్థితే ఇప్పుడు ఎలా ఉంటుందో అంతు చిక్కడం లేదు. నిన్న మొన్నటి వరకూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసులు ముందుకు కదలకుండా అడ్డుకున్నారు. ఇప్పుడు ఇటు అసెంబ్లీ, అటు లోక్‌సభలో వైసీపీ దారుణ పరాజయం పాలైంది. ఇక మీదట కేంద్రం సపోర్ట్ కూడా ఉండదు. మొత్తమ్మీద వైసీపీ అధినేతకు గడ్డుకాలమే.

# లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

- అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం
- విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన


హైదరాబాద్,జూన్4అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

# మోడీ నాయకత్వానికి సవాల్‌గా ఫలితాల తీరు !

హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

దేశ సార్వత్రిక ఎన్నికల్లో వెలువడుతున్న ఫలితాలు పరిశీలిస్తే...మోడీకి కౌంట్‌డౌన్ మొదలయ్యిందనే చెప్పాలి. ఎన్‌డిఎ కూటమికి ఇండియా కూటిమి గట్టి పోటీని ఇచ్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలకు మించి ఇండియా కూటమి విజయం సాధించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎన్‌డిఎ కూటమి మొత్తం కలిస్తేనే బొటాబొటి మెజార్టీ సాధించేలా ఉంది. బిజెపి మ్యాజిక్ ఫిగర్ దాటడం లేదు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఎన్డీఎ పక్షాలు మోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తాయా.. అంటూ దేశంలో పెద్ద ఎత్తన అప్పుడే చర్చ మొదలయ్యింది. బిజెపిలో కూడా మోడీ నాయకత్వంపై ఇప్పటికీ తీవ్ర అసంతృప్తితో ఉన్నవారు కూడా ఈ చర్చను ఆహ్వానిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ ను కూడా పక్కన పెట్టి మోడీ పదేళ్లుగా రాజ్యం ఏలారు. అందువల్ల ఆర్ఎస్ఎస్ కూడా రంగంఓలకి దిగే అవకాశం లేకపోలేదు. నిజానికి పదేళ్ల యూపిఎ పాలనతో విసిగిపోయిన ప్రజలు బిజెపికి ఓటేసే సమయం లో మోడీ అనే నేత తెరపైకి వచ్చారు. అప్పుడు అద్వానీని నాయకుడిగా ప్రకటించినా బిజెపి గెలిచేది. అద్వానీకి అదృష్టం లేకపోవడంతో పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. 2014లో మోడీ విజయం సాధించాక, 2019లో మాత్రం తన ఛరిష్మాతో గట్టెక్కించారు. 2024లో 400 సీట్ల లక్ష్యంతో మోడీ ద్వయం తమకు తిరుగులేదన్న రీతిలో ముందుకు పోయింది. అయితే పరిస్థితులు అలాగే కనిపించాయి. బలమైన ప్రతిపక్షం లేదన్న వాదన కనిపించింది. కానీ ప్రజలు మోడీ ఏకపక్ష నియంతృత్వంపై విసిగెత్తి ఉన్నారని అర్థం అవుతోంది. ఆర్థిక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, ఏకపక్ష నిర్ణయాలపై ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ఇప్పుడు మెల్లగా ఎన్నికల ఫలితాల్లో కనిపిస్తోంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కక పోయినా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో విజయంతో మోడీ ద్వయానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. నిజానికి చెప్పాలంటే సమస్యలపై మోడీ నాయకత్వం ఏనాడూ చర్చించలేదు. కేవలం ఆర్టికల్ 370 రద్దు, రామాలయం నిర్మాణం, సిసిఎ అమలు, ట్రిబుల్ తల్లాక్ రద్దు వంటివి హైలెట్ చేస్తూ ప్రచారం సాగించారు. నిజానికి ఇవి చేయాల్సిన పనులే అయినా పేదలకు కూడు పెట్టవని మోడీ ద్వయం గుర్తించ లేకపోయింది. ఇకపోతే రాహుల్‌ను కేసులో ఇరికించి అరెస్ట్ చేయించడం, ఇంటిని ఖాళీ చేయించడం, విపక్ష నేతలనే టార్గెట్ చేస్తూ కేసులు పెట్టి జైలుకు పంపించడం, ఇడి, ఐటి కేసులు అన్నీ కక్షసాధింపు ధోరణిలో సాగాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం కూడా ప్రజలకు నచ్చలేదనే చెప్పాలి. మహారాష్ట్రలో షిండేను ప్రోత్సహించి, శివసేనను దెబ్బతీయాలని చూశారు. ఇవన్నీ కూడా నిజానికి ఒరిజినల్ బిజెపి ఎజెండాలో లేవు. అందుకే ప్రజలు సమయం కోసం చూశారని అనిపిస్తోంది.ఇవన్నీ కూడా ప్రజల మదిలో మెదులుతూనే ఉన్నాయి. పదేళ్లలో ఫలితం కానరాలేదని గుర్తించారు. అందుకే ప్రజలు కూడా తమ సమస్యలపై ఆలోచన చేసి ఓటేశారని అనిపిస్తోంది. కాకపోతే కాంగ్రెస్ కూటమికి పూర్తి మెజార్టీ కల్పించ లేకపోయారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు ఇండియా కూటమి గట్టి పోటీని ఇస్తోంది. ఎంతగా అంటే ఓ దశలో వారణాసిలో ప్రధాని మోదీ వెనుకంజలో ఉన్నారని వార్తలు వచ్చాయి. మోదీకి పోటీగా బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్ ఆధిక్యం ప్రదర్శించారు. అయితే మళ్లీ మోడీ ముందంజలోకి వచ్చారనుకోండి. గాంధీనగర్‌లో అమిత్ షా భారీ మెజార్టీతో గెలిస్తే... పోటీ చేసిన వయనాడ్, రాయబరేలీల్లో రాహుల్ విజయ దిశగా సాగారు.అమేథీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ వెనకబడ్డారు.యూపి, మహారాష్ట్రల్లో ఎన్‌డిఎ కూటమి ఆశించిన సీట్లు సాధించలేదు. ఇకపోతే ఫలితాల కారణంగా స్టాక్ మార్కెట్లు ఎప్పుడూ ఒడిదుడుకులకు లోనవుతాయి. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్లు దెబ్బకు కుదేలయ్యాయి. సెన్సెక్స్ 1900 పాయింట్లు నష్టపోయి.. కొనసాగుతుండగా.. నిఫ్టీ 600 పాయింట్లు నష్టపోయాయి. యూపీలో లోక్ సభ ఫలితాలు సంచలనంగా మారుతున్నాయి. ఎస్పీ భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఎస్పీ.. బీజేపీ మధ్య గట్టి పోటీ కొనసాగుతోంది.. ఎన్డీఏ 290 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతుండగా.. ఇండియా కూటమి 220 సీట్లలో లీడ్ లో ఉన్నాయి. కోయంబత్తూరులో బీజేపీ అధ్యక్ష అభ్యర్థి వెనుకంజలో ఓటమి దిశగా ఉన్నారు. అందుకే లోక్ సభ ఎన్నికల ఫలితాలు రసవత్తరంగా మారాయి.. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బొటాబొటి స్థానాలు సాధించే దిశగా మాత్రమే దూసుకెళుతోంది. ప్రారంభ ట్రెండ్స్ నాటి నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మ్యాజిక్ ఫిగర్ మార్క్ ను దాటగా.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా గట్టి పోటీనిస్తోంది. ఈ క్రమంలో జాతీయ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.. ఊహించని విధంగా అంచనాలను తారుమారు చేస్తూ.. కాంగ్రెస్ కూటమి కూడా ఎక్కువ సంఖ్యలో సీట్లలో ఆధిక్యంలో ఉండటంతో.. స్వతంత్ర అభ్యర్థులు.. పలు ప్రాంతీయ పార్టీలతో మాట్లాడుతున్నట్లు చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది.. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నితీష్ కుమార్, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ కింగ్ మేకర్లుగా మారుతారంటూ ఊహగానాలు వెలువడు తున్నాయి. జాతీయ మీడియా వర్గాలు కథనాలు వెలువరించాయి. 225 సీట్లకుపైగా ఇండియా కూటమి లీడ్ కొనసాగుతుండటంతో .. టీడీపీ, జేడీయూ, బీజేడీతో కాంగ్రెస్ చర్చలు జరుపుతుందంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నితీష్ కుమార్, చంద్రబాబుతో కాంగ్రెస్ చర్చించే అవకాశమందని విశ్వనీయవర్గాలు చర్చించినట్లు ఊహగానాలు వెలువడతుండటం చర్చనీయాంశంగా మారింది. 400 సీట్లకు పైనే అనే నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కేవలం బొటాబొటి మెజారిటీకే పరిమితమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అలా జరిగితే ఎన్డీఏ పక్షాలు మోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తాయా అన్న చర్చకూడా మొదలయ్యింది. సార్వత్రిక ఎన్నికల వేళ అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీలు దేశవ్యాప్తంగా పలు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అయితే అవి ఏ మేర ఓటర్లను ప్రభావితం చేశాయనేది ఓట్ల లెక్కింపు వేళ సుస్పష్టమైంది. మొత్తంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్డీఏకు పూర్తి ఆధిక్యం వచ్చి...బిజెపికి సీట్లు తగ్గితే బిజెపిలో మోడీ నాయకత్వపై విశ్వాసం ఉంటుందా అన్నదే చర్చ. ఫలితాలు వెలువడితే తప్ప రాజకీయ చిత్రం స్పష్టం కాదు.



# ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

- భారీ నష్టాల్లో కొనసాగిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల సంపద ఆవిరి
- భారీగగా పెరిగిన బండగారం, వెండి ధరలు

ముంబై,జూన్4అక్షరం న్యూస్)

: ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే, ఇండియా కూటమిల మధ్య హోరాహోరీ పోరుతో సోమవారం స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఎగ్జిట్ పోల్స్‌తో దూసకుపోయిన మార్కెట్లు ఇప్పుడు ధమాల్ మన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్ర ఒడిదుడుకులతో సాగుతూ ఇన్వెస్టర్లు భారీ నష్టాలు మిగిల్చాయి. అంచనాలకు విరుద్ధంగా ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య భీకర పోరు సాగుతుండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మదుపరుల ఊగిసలాట మధ్య

మార్కెట్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 5000 పాయింట్లుపైగా కుప్పకూలింది. పలు కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. స్టాక్ మార్కెట్ల పతనంతో ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల విలువైన సంపద ఆవిరైంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల మధ్య స్టాక్ మార్కెట్‌లో భారీ సందడి నెలకొంది. దీంతో స్టాక్ మార్కెట్‌లో రికార్డు పతనం ప్రభావం బంగారం, వెండి ధరలపై కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో గందరగోళం ఏర్పడిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో ఈరోజు ఫ్యూచర్స్ మార్కెట్‌లో బంగారం ధర దాదాపు రూ.500 పెరిగింది. దీంతో ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,950గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.73,020కి పెరిగింది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.72,870కి చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర రూ. 66,800కి చేరింది. మరోవైపు వెండి రేటు కూడా 500 రూపాయలు పెరిగింది. దీంతో నేడు ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.94,000కు చేరుకుంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 98500, ముంబైలో కిలో వెండి ధర రూ. 94,000, చెన్నైలో కిలో వెండి ధర రూ. 98500, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 94000, కేరళలో కిలో వెండి ధర రూ. 98,500కు చేరింది. అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ఆధారంగా బంగారం ధర ప్రతిరోజూ నిర్ణయించ బడుతుంది. అందుకు తగ్గట్టుగానే గత కొన్ని నెలలుగా బంగారం ధరల్లో మార్పు కనిపిస్తోంది. చైనా, రష్యా, సహా పలు దేశాలు డాలర్ల బదులు బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం వల్ల బంగారం ధర పెరుగుతూ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు బంగారం ధర పెరగడంతో మధ్యతరగతి, నగల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



# ఎన్‌డిఎలో కీలకం కానున్న చంద్రబాబు, నితీశ్ కుమార్

- లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం
- మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు దక్కని సంపూర్ణ మెజార్టీ
- 246 సీట్ల వద్దే ఆగిన బిజెపి ప్రయాణం
- మోడీ నాయకత్వంపై అప్పడే అనుమానాలు
- మెజార్టీ ఎన్‌డిఎ పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యం
- ఆచితూచి అడుగులు వేయనున్న కాంగ్రెస్ కూటమి
- నేడు ఎన్‌డి కూటమి నేతల సమావేశం



న్యూఢిల్లీ,జూన్4 అక్షరం న్యూస్

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల పలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోడీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్‌ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజికి ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహర్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల పక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్లు అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఎన్డీయే కూటమి 292 స్థానాల్లో మెజార్టీలో కొనసాగుతోంది. దాదాపు ఇవే స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉంది. వీలేతై తగ్గే ఛాన్స్ కూడా ఉంది కానీ.. పెరిగే ఛాన్స్ అయితే లేదు. ఈ కూటమిలో ఇప్పుడు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ.. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కీలక పాత్ర పోషించనున్నాయి. ఎందుకంటే.. బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధించింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలంటే ఇంకా 30 సీట్లు కావాల్సి ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే.. మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. వీరికి జనసేన కూడా తోడు కానుంది. అంతేకాకుండా.. ఎన్డీయేలోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. ఇంతకాలం ఎన్‌డిఎ పక్షాలకు పెద్దగా విలువ ఇవ్వని మోడీ నాయకత్వాన్ని వీరు అంత సులువుగా అంగీకరిస్తారా అన్నదే ప్రశ్న. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా.. ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాడాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకం కానుంది. అందుకే.. వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన.. జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే చర్చ నడుస్తోంది. అయనే కాదు.. మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే.. ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే సందేహం బలంగా వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించు కుని.. ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా? లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎ పక్షాలకు గాలం వేసే అవకాశం లేకపోలేదు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తరవాతనే అసలు రాజకీయం మొదలు కానుంది.

# ఎపి ప్రజల విస్పష్ట తీర్పు

- టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు
- వైకాపాకు పత్రిపక్ష మోదా కూడా కట్టబెట్టని ఓటర్లు
- ఓటమి పాలయిన వైకాపా మంత్రులు
- రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి
- 21 స్థానాల్లో పోటీ చేసి అన్నింటా గెలిచిన జనసేన
- పొత్తులతో లాభపడ్డ బిజెపి నేతలు
- 9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు
- ప్రభుత్వం ఏర్పాటుపై పవన్ కళ్యాణ్‌తో చర్చలు

అమరావతి,జూన్4అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్దం చేసుకుంటోంది. ఇకపోతే అధికార వైకాపాను ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు గాను తాజా సమాచారం మేరకు టిడిపి 136 సీట్లను గెల్చుకోబోతున్నది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి 7 సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా పదిసీట్ల వద్దే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు.టిడిపి ప్రముఖుల ంతా విజయం సాధించారు.

నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ది చెప్పారు. అభివృద్దిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ది నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు, రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ది చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించే దిశగా ఉంది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం.. 8-10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ.. కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. ఇప్పటికే 117 స్థానాల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు.. మరో 17 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా.. చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది.

ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలూరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళప్లలె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రులంతా ఓటమి చెందారు. జగన్ మాత్రమే పులివెందులలో విజయం సాధించారు.

## యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు..

### గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి

### 35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు

హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

ఢిల్లీలో అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ఉత్తరప్రదేశ్ గుండా వెళ్లాలని చమత్కరిస్తుంటారు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా 80 సీట్లు ఉన్నాయి. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ మెరుగైన ఫలితాలను రాబట్టింది. ప్రధాని మోదీ స్వయంగా యూపీలోని వారణాసి నుంచి రెండు సార్లు ఘనవిజయాన్ని నమోదు చేశారు. బీజేపీకి రాజకీయ కేంద్రంగా ఉత్తరప్రదేశ్ ఉంటుంది. రామాలయం వంటి సున్నితమైన అంశాన్ని ఆయుధంగా రాజకీయాలు చేసే ఈ పార్టీకి యూపీ ముఖ్యమైన రాష్ట్రం. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు పలుమార్లు రామ మందిర ప్రస్తావన తెచ్చారు. కానీ, ఈ సారి ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోతున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇండియా కూటమి అనుకున్నదానికంటే అద్భుతమైన ఫలితాలను రాబట్టుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలి రౌండ్‌లలో ఇండియా కూటమి.. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగా బీజేపీని కట్టడి చేస్తున్నదని అర్థమవుతున్నది. యూపీలో 80 పార్లమెంటు స్థానాల్లో ఫలితాల సరళి ఇలా ఉన్నది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ప్రకారం 80 సీట్లల్లో బీజేపీ 35 స్థానాల్లో, సమాజ్‌వాదీ 34 స్థానాల్లో, కాంగ్రెస్ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. ఇండియా కూటమి 42 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ఎన్డీయే కూటమి 38 సీట్లల్లో ముందంజలో ఉన్నది. అనూహ్యంగా ఇక్కడ బీఎస్పీ ఒక్క సీటులోనూ ఆధిక్యంలో లేదు. కాగా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై వెనుకబడ్డారు. రాహుల్ గాంధీ ఈ సారి అమేథీలో కాకుండా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నుంచి బరిలో నిలిచి లీడ్‌లో ఉన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని అమేథీలో ఓడించి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్మృతి ఇరానీ ప్రస్తుతం ఈ స్థానంలో వెనుకంజలో ఉన్నది. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి 64 సీట్లు గెలుచుకుంది. ఇందులో 62 స్థానాలను బీజేపీ గెలిచింది.

## సొంత జిల్లాలో సిఎం రేవంత్‌కు ఝలక్

### ఓటమి దిశగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్

### గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ



మహబూబ్‌నగర్,జూన్4 అక్షరం న్యూస్)

సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది. ఇక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ విజయం దాదపుగా ఖారారు అయ్యింది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 8 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పేలా లేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 25,957 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేయడం ఖాయం.

## ఖమ్మం అభ్యర్థి రామసహాయం ఘన విజయం

### నామా నాగేశ్వర్ రావుపై 3,70,921 ఓట్ల మెజారిటీతో గెలుపు



ఖమ్మం,జూన్4(అక్షరం న్యూస్)

ఖమ్మం లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి అక్కడి నుంచి ఘన విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి నామా నాగేశ్వర్ రావుపై 3,70,921 ఓట్ల మెజారిటీతో గెలిచారు. రామసహాయం రఘురామ్ రెడ్డి కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత తొలి రౌండ్ నుంచి ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. చివరికి భారీ మెజారిటీతో విజయం దక్కించుకున్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన తాండ్ర వినోద్ రావు మూడో స్థానానికి పరిమితమయ్యారు. కాగా రామసహాయం రఘురామ్‌రెడ్డి తెలుగు నటుడు వెంకటేశ్‌కు, కాంగ్రెస్ నేత, పారిశ్రామికవేత్త పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. రఘురామ్ రెడ్డి ఇద్దరు కొడుకుల్లో ఒకరికి వెంకటేశ్, మరొకరికి పొంగలేటి తమ బిడ్డలను ఇచ్చి వివాహం జరిపించారు. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలంగాణలో తొలి విజయం నమోదైంది. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి 3.5 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. సమీప ప్రత్యర్థి, భారాస అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై ఆయన విజయం సాధించారు. మరోవైపు కాంగ్రెస్‌కు చెందిన మల్లు రవి (నాగర్‌కర్నూల్), కడియం కావ్య (వరంగల్), గడ్డం వంశీకృష్ణ (పెద్దపల్లి), చామల కిరణ్ కుమార్ రెడ్డి (భువనగిరి), బలరాం నాయక్(మహబూబాబాద్), కుందురు రఘువీర్ రెడ్డి (నల్గొండ), సురేశ్ షెట్కార్(జహీరాబాద్) ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

## కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

### బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెశిష్ గెలుపు



హైదరాబాద్,జూన్4అక్షరం న్యూస్)

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణెళిష్ విజయం

సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ ఘన విజయం సాధించారు. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన పెద్ద కుమార్తె లాస్య నందిత బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. దీంతో బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీగణెళిశ్ తరవాత కాంగ్రెస్‌లో చేరి గెలిచారు.

# లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం

**ఒక్కచోట కూడా ముందంజలో లేని అభ్యర్థులు**

**కౌంటింగ్ కేంద్రం వీడి వెళల్ఇన మల్కాజిగిరి అభ్యర్థి**

హైదరాబాద్,జూన్4(అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బిఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటి కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపి కి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

# గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం

**రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు**



గాంధీనగర్,జూన్4 అక్షరం న్యూస్)

ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

# నీట్ యూజీ తుది ఆన్సర్ 'కీ' విడుదల

న్యూఢిల్లీ,జూన్4అక్షరం న్యూస్)

: దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5వ తేదీన నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాల వెల్లడికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సమాయత్తమవుతోంది. ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫైనల్ ఆన్సర్ కీ మంగళవారం విడుదలైంది. పరీక్షకు హజరైన అభ్యర్థులు నీట్ యూజీ తుది ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 14న నీట్ యూజీ ఫలితాలు విడుదలకానున్నాయి. కాగా ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరందరికీ మే 5న దేశవ్యాప్తంగా 571 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగింది. నీట్ యూజీలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

# నిజామాబాద్‌లో అర్వింద్ విజయం

**జీవన్ రెడ్డిపై 1.13లక్షలకు పైగా ఓట్లతో గెలుపు**



నిజామాబాద్,జూన్4అక్షరం న్యూస్)

: నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా మరోమారు ధర్మపురి అర్వింద్ గెలుపొందారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిపై ఆయన 1.13లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. ఎన్నికల సరళిని చూస్తే వార్ వన్‌సైడం అన్నట్లుగా సాగింది. అలాగే బిజెపి మొత్తం 8స్థానాల్లో గెలుపొందింది. గతంలో ఉన్న నాలుగు సీట్లను 8కి తెచ్చింది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు సత్తా చాటాయి. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆదినుంచి దూసుకుపోయారు. ఈయనకు 2,82,634 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి 45,100 ఓట్ల తేడాతో వెనుకబడి ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాత్రం 2.31 లక్షల ఓట్ల తేడాతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు. తెలంగాణలో ఎక్కడా బీఆర్ఎస్ పార్టీ ఆధిక్యంలో కనిపించకపోవడం ఆ పార్టీ శ్రేణులను నిరాశకు గురి చేస్తోంది. మూడో సారి కూడా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని అర్వింద్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. మోడీ మూడోసారి ప్రధాని కానున్నారు.. నిజామాబాద్ పార్లమెంటులో 5 లక్షల స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల రుణాలు ఇచ్చామన్నారు. 7 లక్షల పైన ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చామన్నారు.గత 2 ఏళ్లుగా పసుపు రైతులకు మేలు చేసేలా స్పైసీస్ బోర్డు, పసుపు బోర్డు పని చేస్తోందన్నారు. కేంద్రం పసుపు ఎగుమతులు పెంచటం ద్వారా రైతులకు మంచి ధరలు వస్తున్నాయని తెలిపారు. ప్రధాని మోడీ చొరవతో పసుపు రైతులకు మేలు చేకూరనుందన్నారు. మోడీ ప్రపంచ దిశానిర్దేశకుడన్నారు. రాజకీయ నాయకుడనే మాటకు అర్థాన్ని మార్చేసిన నేత మోడీ అని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆదిలాబాద్ లోక్‌సభ సీటు నుంచి భాజపా అభ్యర్థి గోడం నగేష్ విజయం సాధించారు. 78వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి విజయం సాధించారు. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం సాధించారు. వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2.02లక్షల ఓట్లకు పైగామెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24లక్షల మెజార్టీతో విజయం సాధించారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ 45వేలకు పైగా

మెజార్టీతో గెలుపొందారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి 1.95లక్షలకు పైగామెజార్టీతో విజయఢంకా మోగించారు. నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి 85వేలకు పైగామెజార్టీతో గెలుపొందారు. నిజామాబాద్‌లో భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1.13లక్షలకు పైగామెజార్టీతో విజయం సాధించారు. కరీంనగర్ లోక్‌సభ సీటు నుంచి భాజపా నేత బండి సంజయ్ 2.12లక్షలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.31లక్షలకు పైగామెజార్టీతో విజయం సాధించారు...మహబూబ్‌నగర్‌లో డికె అరుణ, చేవెళ్లలో కొండా విశ్వేవ్వర్ రెడ్డి, మల్కాజిగిరిలో ఈటెల రాజేంద్ విజయం సాధించారు.

# వారణాసిలో మోడీ ఘన విజయం

**అజయ్ రాయ్‌పై లక్షన్నర ఓట్ల మెజార్టీతో గెలుపు**



వారణాసి,జూన్4(అక్షరం న్యూస్)

:వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై లక్షన్నర ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు మొదలైనప్పుడు మోదీ వెనకంజలో ఉండండ కాస్త టెన్షన్ పెట్టినా ఆ తరవాత లీడ్‌లోకి వచ్చారు. చివరకు మరోసారి వారణాసిని చేజిక్కించుకున్నారు. ఈ గెలుపుతో ఆయన హ్యాట్రిక్ కొట్టారు. 1991 నుంచి బీజేపీ వారణాసిలో 9 సార్లు విజయం సాధించింది. మధ్యలో 2004లో కాంగ్రెస్ అభ్యర్థి ఖీఐ మిశ్రా విజయం సాధించారు. అప్పుడు మినహా ఎప్పుడూ వారణాసి బీజేపీకి కంచుకోటగా ఉంది. అజయ్ రాయ్ మూడుసార్లు వారణాసిలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నిజానికి మొదట అజయ్ రాయ్ 6,223 ఓట్లతో ముందంజలో ఉన్నారు. తరవాత మోదీ పుంజుకున్నారు. 5 లక్షల ఓట్ల మెజార్టీ రాగా అజయ్ రాయ్‌కి రాగా మోదీకి 6.12 లక్షల ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే...దేశవ్యాప్తంగా చూసుకుంటే మాత్రం బీజేపీ జోరు తగ్గింది. ఆశించిన స్థాయిలో ప్రభావం చూపించలేదు. 2014లో మోదీ వేవ్‌లో చాలా రాష్ట్రాలు క్లీన్‌స్వీప్ అయ్యాయి. కానీ ఈ సారి మహారాష్ట్ర, యూపీలో మాత్రం ఔఅం వెనకబడింది. ఇండీ కూటమి గట్టి ప్రభావాన్ని చూపించింది. 2014 నుంచి యూపీలో బీజేపీ బలం పెరుగుతూ వచ్చింది. కానీ ఇప్పుడు ఒక్కసారిగా వెనకబడిపోయింది.

# ఢిల్లీలో ఏడు సీట్లు బిజెపి వశం

**సత్తా చాటలేకపోయిన ఆప్**

న్యూఢిల్లీ,జూన్4(అక్షరం న్యూస్)

: ఢిల్లీలో అధికారంలో ఉన్న 'ఆమ్ ఆద్మీ పార్టీ', ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పుడు చక్రం తిప్పి, గత ఎన్నికల్లోనూ గట్టి ఉనికిని చాటుకున్న మాయావతి సారథ్యంలోని బీఎస్పికి 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయి. 2019 ఎన్నికల్లో ఒక్క పార్లమెంటు స్థానం కూడా గెలుచుకోని 'ఆమ్ ఆద్మీ పార్టీ' ఈసారి (2024) కూడా ఎన్నికల్లోనూ ఖాతా తెరవకుండానే చతికిలపడింది. బీజేపీ మరోసారి ఢిల్లీలోని 7 లోక్‌సభ నియోజకవర్గాల్లో విజయకేతనం ఎగురవేసింది. కొద్దిలో కొద్దిగా ఊరట అన్నట్టుగా 'ఆప్' పంజాబ్‌లో ఒక సీటు గెలుచుకుంది. ఉత్తరప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, దళిత పవర్‌హౌస్‌గా పేరున్న మాయావతి పార్టీ బీఎస్పీ ఈసారి ఖాతా తెరవకుండానే చతికిలపడింది. బీఎస్పీ మొత్తం 80 సీట్లలో పోటీ చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడం ఆ పార్టీని విస్తుపోయేలా చేసింది. 68 ఏళ్ల మాయావతి 1995, 1997, 2002, 2007లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఎంపీగా కూడా సేవలందించారు.

# అమేథీలో ఓడిన స్మృతి ఇరానీ

**కిశోరీలాల్ శర్మను అభినందించిన ప్రియాంక**



లక్నో,జూన్4అక్షరం న్యూస్)

ఉత్తరప్రదేశ్ అమేథీలో బీజేపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ గెలిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కిశోరీని అభినందించారు. ఆయన ప్రియాంకా గాంధీ ఎప్పుడో ధీమా వ్యక్తం చేశానని ఎక్స్ లో తెలిపారు. శుభాకాంక్షలు కిశోరీ భయ్యా అని ట్విట్ చేశారు. ఆయన 1.8లక్షల ఓట్ల తేడాతో స్మృతి ఇరానీపై విజయం సాధించారు. ఈయన గెలుపుకోసం ప్రియాంక గాంధీ విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గతంలో కంటే తక్కువ సీట్లతో బీజేపీ సరిపెట్టుకుంది. దేశ రాజకీయాల్లో కీ రోల్ ప్లే చేసే ఉత్తరప్రదేశ్ లోక్ సభ స్థానాలు ఎక్కువ శాతం ఇండియా కూటమి గెలుచుకుంది.

# ఉమ్మడి వరంగ్‌లో కాంగ్రెస్ సత్తా

- వరంగల్, మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు
- భారీ మెజార్టీతో గెలచిన బలరామ్ నాయక్, కావ్య



వరంగల్,జూన్4అక్షరం న్యూస్)

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు హోరా హోరీగా జరిగినప్పటికీ ఫలితాలు మాత్రం వన్ సైడ్ అయ్యాయి. కౌంటింగ్ ప్రారంభం నుండి చివరి వరకు కాంగ్రెస్ అభ్యర్థులు రౌండ్ రౌండ్ కు మెజార్టీని కొనసాగించారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అనుకున్న ఎవ్వరు ఊహించని స్థాయిలో మెజార్టీ రావడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ హవా ముందు బిజెపి వాడిపోగా.. కారు కదలలేక పోయింది. వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ తో ప్రారంభమైన మెజార్టీ ప్రతి రౌండ్ కు మెజార్టీ పెరుగుతూ చివరి రౌండ్ వరకు కొనసాగింది. వరంగల్ పార్లమెంటు లో బిజెపి రెండవ స్థానానికి నిలవగా, బీ అర్ ఎస్ మూడవ స్థానానికి పరిమితమైంది. మహబూబాబాద్ లో బీ అర్ ఎస్ రెండవ స్థానంలో ఉండగా బిజెపి మూడవ స్థానానికి వెళ్ళింది. గెలుపు పై ధీమాతో ఉన్న కడియం కావ్య కౌంటింగ్ సెంటర్ కు ఆలస్యంగా వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ప్రధానంగా కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇక్కడ కాంగ్రెస్, బీఅర్ఎస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని అనుకున్న కాంగ్రెస్ విజయం ఖాయమనుకున్నారు. కానీ ఈ రోజు ఫలితాల్లో పెద్ద సంఖ్యలో మెజార్టీ వస్తుందని ఎవరు ఊహించలేదు. ఎవరు గెలిచినా లక్ష లోపు మెజార్టీతో గెలుస్తారు అనుకున్నారు. కానీ అంచనాలకు మించి 3 లక్షల 49 వేల 165 మెజార్టీ తో సమీప బీ అర్ ఎస్ అభ్యర్థి మాలోతు కవిత పై కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు. మహబూబాబాద్ పార్లమెంట్లో పరిధిలో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా ఉండడం ఒక కారణమైతే. మరో కారణం బీ అర్ ఎస్ పార్టీ పై ఉన్న వ్యతిరేకతకు తోడు బిజెపి అభ్యర్థి బలమైన అభ్యర్తికకపోవడంతో పాటు బిజెపి పార్టీ సైతం బలంగా లేదు. దీంతో నేడు వెలువడిన ఫలితాలతో ప్రజలు ఏక పక్షంగా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3 లక్షల మెజార్టీ సాధించారు. ఇక వరంగల్ పార్లమెంట్ పరిధిలో కూడా ఊహకందని మెజార్టీని సాధించింది కడియం కావ్య. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఢీ అంటే ఢీ అనే విధంగా పోటీపడ్డారు. ఇక్కడ త్రిముఖ పోటి నెలకొన్న. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరూ గెలిచిన 50 వేల లోపు మెజార్టీ వస్తుందని అంచన వేశారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ, ఆ అభ్యర్థి సైతం తక్కువ మెజార్టీ తో విజయం సాధిస్తామని అనుకున్నారు. కొన్ని ఎగ్జిట్ పోల్ సంస్థలు వరంగల్ పార్లమెంటులో బీజేపీ గెలుస్తుందని చెప్పారు. కానీ అంచనాలు తారు మారై కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ఊహించని విధంగా 2 లక్షల 19 వేల 691 మెజార్టీతో సమీప బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై విజయం సాధించింది. కడియం కావ్యకు బీజేపీ పార్టీ అభ్యర్థి పై ఉన్న వ్యతిరేకత, బీఅర్ఎస్ అధికారానికి దూరం కావడం కలిసివచ్చిన అంశాలుగా చెప్పవచ్చు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలిచిన వరంగల్ తీర్పు, పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా ఎంపీ వచ్చేసరికి ఓట్లు కాంగ్రెస్ కు మళ్ళాయి. ఏది ఏమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు స్థానాల్లో రికార్డ్ స్థాయి మెజార్టీ రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పవచ్చు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2019 పార్లమెంటు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ 3 లక్షల 50 వేల 298 మెజార్టీ సాధించి రికార్డు సృష్టించగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2 లక్షల 19 వేల 691 మెజార్టీ సాధించింది. 2019 ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి టీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత లక్ష 46 వేల 600 మెజారిటీతో విజయం సాధించగా 2024లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ 3 లక్షల 49 వేల 165 మెజార్టీ సాధించి కవిత రికార్డులు బ్రేక్ చేశారు.



# ప్రజలు ఎవరికీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు

- మేము మోడీతో పాటు...వ్యవస్థలతోనూ పోరాడం
- ప్రజలు మాకు అండగా నిలిచి ఓటేశారు
- కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్య



న్యూఢిల్లీ,జూన్4అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు మోదీని ఓడించారని తేల్చి చెప్పారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని అన్నారు. మోదీ, అమిత్‌షాలు వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ఎన్నిల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారని సెటైర్లు వేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేసినట్టు స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఐకమత్యంతో పని చేసిందని వెల్లడించారు. బీజేపీతో పాటు ఎన్నో సంస్థలతో పోరాడామని రాహుల్ వివరించారు. ఈ ఎన్నికల్లో మేం పోరాడింది కేవలం బీజేపీతోనే కాదు. ఎన్నో సంస్థలతో పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ దేశ వ్యవస్థతో పోరాటం చేశాం. సీబీఐ,ఈడీ దర్యాప్తు

సంస్థలతోనూ పోరాటం చేశాం. ఈ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా తమ గుప్పిట్లో పెట్టుకుని ఆడించారు. దేశ ప్రజలు మోదీని ఓడించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు' బీజేపీ అహంకారంతో రాజ్యాంగ వ్యవస్థను దెబ్బతీసింది. దేశానికి ఇండియా కూటమి కొత్త విజన్ ఇచ్చిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడారు.

బీజేపీ నేతలు పార్టీలను విడదీసి సీఎంలను జైలులో పెట్టారని విమర్శించారు. మోదీ,అదానీల మధ్య ఉన్నది అవినీతి బంధం అని ఆరోపించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈడి,సీఐడీలను సొంత ప్రయోజనాలకు బీజేపీ వాడుకుందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టపడ్డారని అన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేశారన్న రాహుల్ వారందరికీ అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీతో పాటు అనేక సంస్థలతో పోరాడామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మల్లి కార్జున ఖర్గేఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పోరాటం బవిష్యత్తు లో కూడా కొనసాగుతుందని తెలిపారు. భారత్ జోడో న్యాయ యాత్ర పార్టీకి ఎంతో ఉపయోగపడిందని అన్నారు. తమతో కలిసి నడిచిన అన్ని పార్టీలకు అభినందనలు అని అన్నారు. ఐక్యమత్యంతో మంచి ఫలితాలను సాధించామని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీకి

÷-పష్టమైన మెజారిటీ రాలేదని ..ఇది మోదీ పరాజయం అని విమర్శించారు. మీడియా సామవేశంలో సోనియా, జైరామ్ రమేశ్ కూడా పాల్గొన్నారు.

# యాక్షన్ థ్రిల్లర్‌గా వాట్ ద ఫిష్




హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

అదితి, జాన్సన్, హరినాథ్ పొలిచెర్లా, సుస్మితా ఛటర్జీ, సత్య ముఖ్య పాత్రలు పోషించిన ఈచిత్రం 'వాట్ ది ఫిష్'. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో విశాల్ బెజవాడ నిర్మించారు. 'ఇదొక యూనిక్ యాక్షన్ థ్రిల్లర్, హిలేరియస్ ఎంటర్‌టైనర్. ఇటీవల విడుదల చేసిన నిహారిక కొణిదెల, వెన్నెల కిశోర్ ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.' అని దర్శక నిర్మాతలు చెప్పారు. వివిధ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

# అవను రిలేషన్‌షిప్‌లోనే ఉన్నా


**కృతిశెట్టి కొంటె సమాధానం**





హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

తన తాజా సినిమా 'మనమే' ప్రమోషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బెంగళూరుభామ కృతిశెట్టి. వరుసపెట్టి టీవీ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నది. ఈ క్రమంలో ఎదురవుతున్న చిలిపి ప్రశ్నలకు కూడా తెలివిగా సమాధానాలిచ్చేస్తున్నది ఈ అందాల బేబమ్మ. 'మీరు సింగిలా? రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నేను సింగిల్ కాదు. రిలేషన్‌లోనే ఉన్నా' అని సూటిగా సమాధాన మిచ్చేసింది. 'ఎవరితో?' అనడిగితే.. 'నా పనితో.. నా పనితో రిలేషన్‌లో ఉన్నా' అంటూ నవ్వులు పూయించేసింది కృతిశెట్టి. కాబోయేవాడు ఎలావుండాలి? అనడిగితే.. 'మంచివాడై ఉండాలి. నిజాయితీపరుడై ఉండాలి. సాటివారిపై దయ కలిగినవాడై ఉండాలి' అంటూ అందంగా నవ్వేసింది. ఇంకా చెబుతూ 'నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. యాక్షన్ సినిమాలు ఇష్టం. హీరోల్లో రామ్‌చరణ్ అంటే అభిమానం. కలిసి నటించే అవకాశం వస్తే మిస్ చేసుకోను' అంటూ చెప్పుకొచ్చింది కృతిశెట్టి.



# హీరామండి..సెకండ్ సీజన్ ప్రకటన

హైదరాబాద్,జూన్4అక్షరం న్యూస్)

సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'హీరామండి: ది డైమండ్ బజార్' ఇటీవల విడుదలై సంచలనం సృష్టించింది. భారీ తారాగణంతో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ వెబ్ సిరీస్ బాలీవుడ్ ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. తన సినిమాల్లాగే దీన్ని కూడా సంజయ్ చాలా గ్రాండ్‌గా తెరకెక్కించారు. ఇప్పుడీ సిరీస్‌కు సీజన్ 2ను ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. మొదటి పార్ట్‌కు కొనసాగింపుగా ఏం చూపనున్నారో వివరించారు. సీజన్2 గురించి సంజయ్‌లీలా భన్సాలీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సిరీస్ కోసం నేను 2022లో 'గంగూబాయి కాఠియావాడి' పూర్తయినప్పటి నుంచి కష్టపడ్డాను. నా తొలి సిరీస్ కావడంతో మరింత కష్టంగా అనిపించింది. బాధ్యతగా భావించి దీని పనులు మొదలుపెట్టినప్పటినుంచి బ్రేక్ లేకుండా పని చేశాను. 'హీరామండి-2'లో వేశ్యలందరూ లాహోర్ వదిలి సినీ పరిశ్రమకు వస్తారు. దేశ విభజన సమయంలో వారందరూ ముంబయి, కోల్‌కతా వెళ్లి స్థిరపడతారు. అక్కడినుంచి ఇండస్ట్రీలోకి ఎలా వచ్చారన్నది చూపనున్నా. సీజన్2లోనూ వాళ్లందరూ డ్యాన్స్ చేస్తారు. అయితే మొదటి పార్ట్‌లో నవాబుల కోసం డ్యాన్స్ చేసినవారు.. రెండో సీజన్‌లో చిత్ర నిర్మాతల కోసం చేస్తారు. ఈ కథతో ముందుకువెళ్లనున్నా. ఎప్పుడవుతుందో చూడాలి' అని తెలిపారు. ఇక సీజన్ 2 ప్రకటించడంలోనూ సంజయ్ తన మార్క్ చూపారు. 100 మంది అమ్మాయిలు అనార్కలీ డ్రెస్‌లో డ్యాన్స్ వేస్తూ.. సీజన్2 ఉన్నట్లు ఆ మూమెంట్స్‌తో తెలిపారు. ఈ వీడియోను నెట్‌ఫ్లిక్స్ షేర్ చేయగా అది అందరినీ ఆకట్టుకుంటోంది. మొదటి భాగానికి మంచి ప్రేక్షకాదరణ వచ్చిందని అందుకే రెండో దాన్ని తెరకెక్కించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. తొలిభాగంలో మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితిరావు హైదరీ, రిచా చద్దా, సంజీదా షేక్, షర్మిన్ సెగల్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. రూ.200కోట్లతో రూపొందిన ఫస్ట్‌పార్ట్‌లోని కొన్ని సన్నివేశాలు ఇన్‌స్టాలో ట్రెండ్ సృష్టించాయి.

# మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నా: పూజా హెగ్డే



హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసిందీ భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## బాలయ్య, చిరుల కొత్త సినిమాలపై ఆసక్తి





హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

ఒకవైపు కొత్త సినిమాల విడుదలలు... మరోవైపు కొత్త కలయికల ప్రకటనలతోనూ చిత్రసీమ ఎప్పుడూ సందడిగా కనిపించేది. కానీ కొన్ని నెలలుగా స్తబ్దత నెలకొంది. ఎన్నికలు, ఐపీఎల్ కారణంగా విడుదలలు లేక వేసవి సీజన్ తుడిచి పెట్టుకుపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత మళ్లీ చిత్రసీమలో మునుపటి వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే కొత్త సినిమాల విడుదలలు ఊపందుకున్నాయి. వారం వారం మూడు సినిమాలొస్తున్నాయి. ఈ నెలలోనే 'కల్కి 2898 ఎ.డి' రాబోతోంది. కొత్త సినిమాల ప్రకటనలకీ రంగం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేడుకలో పాల్గొన్న అగ్ర కథానాయకుడు బాలకృష్ణ 'మాది ఓ కాంబినేషన్ ఉంది, త్వరలోనే ప్రకటిస్తామ'ని చెప్పారు. 'విశ్వంభర' చిత్రీకరణతో బిజీగా గడుపుతున్న మరో అగ్ర నటుడు చిరంజీవి నుంచీ ఓ కొత్త ప్రకటన వెలువడే అవకాశాలున్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. మోహన్‌రాజా దర్శకత్వంలో, చిరంజీవి కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందనున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి. బి.వి.ఎస్.రవి కథని సిద్ధం చేశారు. సాయిదుర్గా తేజ్ సహా యువ కథానాయకులు నటించే పలు చిత్రాలు అధికారిక ప్రకటన కోసం సిద్ధమవుతున్నాయి.

# కంగువా తరవాత పూజాతో సూర్య మరో సినిమా





హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

త్వరలో 'కంగువా'తో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు తమిళ కథానాయకుడు సూర్య. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్న ఆయన.. తన 44వ చిత్రం కోసం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజుతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. పూజా హెగ్డే కథానాయిక. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది చిత్రబృందం. 'లైట్స్, కెమెరా, యాక్షన్.. 'సూర్య 44' ప్రయాణం ప్రారంభమైంద'ని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో సూర్య సరికొత్త లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. లవ్ అండ్ వార్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుంది. జోజు జార్జ్, జయరామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఇకపై మరింత కష్టపడతానంటున్న సమంత



హైదరాబాద్,జూన్4 అక్షరం న్యూస్)

నటిగా దక్షిణాదిలోని అగ్రతారల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు సమంత. ఇటీవలే ఆమె మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఐఎండీబీ ఇటీవలే 'గత దశాబ్దంలో ఎక్కువ మంది చూసిన భారతీయ సెలబ్రిటీల జాబితా'పై సర్వే నిర్వహించింది. ఇందులో సమంతకు 13వ స్థానం లభించింది. ఈ విషయంపై ఆమె స్పందించారు. 'నటిగా ఇలాంటి గుర్తింపు తెచ్చుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది నా కృషికి, అదృష్టానికి తగిన ప్రతిఫలం. ఇండస్ట్రీలో ఇన్నేళ్లు ఎలా గడిచాయో తెలియట్లేదు. కెరీర్‌ను ఇప్పుడిప్పుడే మొదలుపెడ్తున్నట్టు ఉంది. వరుస సినిమాల్లో నటించేందుకు అద్భుతమైన పాత్రలు వస్తున్నాయి. ఇకపై తాను నటించే ప్రతీ సినిమాలో అభిమానుల కోసం రెట్టింపు కష్టపడతా' అని చెప్పారు. కాగా, ఈ జాబితాలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెళి అగ్రస్థానంలో నిలువగా.. షారుక్ ఖాన్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, ఆలియా భట్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. దక్షిణాది నుంచి తమన్నా, నయనతార 16, 18వ స్థానంలో నిలిచారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత దొంతుల లింగం మృతి...

**- నివాళి అర్పించిన శాసనసభ్యులు మక్కాన్**



**జ్యోతి నగర్ జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 33 డివిజన్ మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంతుల లింగం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందా రు. ఫైవ్ ఇంక్లైన్ ఏరియా పరుశురాం నగర్ లోని నివాసంలో ఆయన మృతదేహానికి పూలదండ వేసి రామగుండం శాసనసభ్యులు నివాళులర్పించారు. దొంతుల లింగం కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మహంకాళి స్వామి పెద్దెల్లి ప్రకాష్ మారేడ రాజిరెడ్డి పాత పెల్లి ఎల్లయ్య బండి రాము అంజయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా దంతుల లింగం రెండుసార్లు కార్పొరేటర్ గా విజయం సాధించారు. 1975 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.

## ఖనిలో ఘనంగా అమేజింగ్ స్టార్ అశోక్ వేముల పుట్టినరోజు వేడుకలు



**జ్యోతి నగర్. జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సోమవారం సాయంత్రం గోదావరిఖనిలో న్యూ ఇండియా పార్టీ ఉపాధ్యక్షులు సినీ నటుడు అమేజింగ్ స్టార్ అశోక వేముల జన్మదిన వేడుకలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వ్యాపార వేత్తగా, కళాకారుడిగా రాజకీయ నేతగా ప్రజల హృదయాలు చూరగొంటూ ప్రజల మనిషిగా ముందుకు వెళుతున్నాడని అతిదులు కొనియాడారు. లఘు చిత్రాలు, రాజకీయాల వాటికే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా ముందు వరుసలో ఉంటూ నేనున్నానంటూ ఎంతో మందికి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు అని అన్నారు. నిర్మతగా కరోనా క్రియేషన్ అధినేతగా ముందుకు వెళుతూ హీరోగా రాముడిగా కృష్ణుడిగా దుర్యోధనుడిగా అర్జునుడిగా మన్మధుడిగా రాజుగా అల్లూరి సీతారామరాజు గా వెంకటేశ్వరుడిగా భక్తుడిగా బిచ్చగాడిగా పోలీసుగా ముసలోడిగా విలన్ గా ఇలా పలు వేశాలలో రాణిస్తూ గోదావరిఖని ప్రాంతంలో అమేజింగ్ స్టార్ గా వెలుగొందుతుతు ఏ పాత్రలోనైనా తనకు తనే సాటి అని నిరూపిస్తూ ముందుకు వెళుతున్న వేముల అశోక్ వెండితెర చిత్రాలలో నటించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జె వి రాజు, యూట్యూబ్ కళాకారులు నటులు ప్రొడ్యూసర్ బడుకోలు దేవేందర్ రెడ్డి , డైరెక్టర్ ఎల్ బి కే విజయలక్ష్మి, కే సురేష్, కనకారెడ్డి , పాత్రికేయులు దయానంద్ గాంధీ, సురభి శ్రీధర్ మరియు అందే సదానందం, గోదావరిఖని కళాకారులు కొల్లూరి ప్రసాద్, మేకల శ్రీకాంత్, పి ఎన్ పటేల్, గురుమూర్తి, తూము పద్మ, అంజి బాబు, బిఆర్ చారి, తిరుపతి,నరేష్, సర్వర్, ఫిరోజ్ సంజీవరాజు, సోగాల వెంకటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అశోక్ వేములకు శుభాకాంక్షలు తెలిపారు

## వైసీపీ పార్టీ అహంకార ధోరణికి ఏపీ ప్రజలు టీడీపీ పార్టీకి పట్టం

**- టి,టిడిపి మండల అధ్యక్షుడు రామచంద్రయ్య**



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 4 :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో మంగళవారం వెలువడిన ఫలి తాల్లో ఏపీ ప్రజలు ఇన్నాళ్ళు పాలించిన వైసీపీ పార్టీ అధికార దాహంతో రాష్ట్ర అభివృద్ధిని మరిచి,ప్రతిపక్షాల పట్ల,ప్రజల పట్ల అహంకార ధోరణితో కక్షపూరితంగా వ్యవహారించినందుకు అక్కడి ప్రజలు తెలుగు దేశం పార్టీకి పట్టం కట్టారని టిడిపి మండల అధ్యక్షుడు బొక్క రామచంద్ర య్య(చంద్రబాబు) అన్నారు. ఏపీలో టిడిపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగామండలంకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు) ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, సీట్లు పంపిణి చేయడం జరిగింది.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేష్, ఉమ్మగొని నర్సయ్య గౌడ్, టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, ఎండి.జహంగీర్,తానాజీ, కొమరం జీ,నకిర్త సత్తయ్య,మాల మల్లేశం, పిన్నింటి మల్లారెడ్డి, శాతల రవి, నకిర్త స్వామి,పన్నాల శ్రీనివాస్, పన్నాల వెంకటరమణ,నాకిర్త వెంకటేష్,పిన్నింటి నరసయ్య,బిర్రు బాబు తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల సంబరాలు

**ఖమ్మం/వైరా జూన్ 4 (అక్షరంన్యూస్) :** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం తో పాటు జనసేన అభ్యర్థులు గెలవడంను కాంక్షిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులో రేచర్ల బజార్లో రేచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఫోటో వద్ద కేక్ కట్ చేసి బాంబులు పేల్చి సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



# బలరాం నాయక్ విజయోత్సవ సంబరాలు...



**- పాల్గొన్న కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం శ్రేణులు...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 4/అక్షరం న్యూస్:** సిపిఐ, సీపీఎం మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘనంగా విజయం సాధించడంతో గార్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ, మరియు భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సీపీఎం నాయకులతో కలిసి స్థానిక నెహ్రూ విగ్రహ కూడలి వద్ద టపాసులు కాల్చి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి , జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం,సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ లు ,మాట్లాడుతూ ఇండియా కూటమి మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్లమెంటు అభివృద్ధికి బలరాం నాయక్ అభివృద్ధికి బాటలు వేస్తారని తెలిపారు.ఈ విజయోత్సవ వేడుకలలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్,మాజీ ఎంపీపీ బానోత్ అర్జున, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఎంనాయకులు నాగరాజు,సిపిఐ నాయకులు పోతుల నరసింహారావు,మాజి సర్పంచ్ బాదావత్ రవి, ది కొండరాము, కొనకంచి రామకృష్ణ,సొసైటీ డైరెక్టర్ ఆదెపు వెంకటేశ్వర్లు, జర్పుల పృథ్వీ రాజ్ నాయక్, షేక్ యాకుబ్ పాషా, కోల కుమార్ గౌడ్,సోను, మెరుగు వినోద, మాలోత్ భాస్కర్, పాలేరు వెంకటేశ్వర్లు, ఏదునూరి ఐలయ్య,మీరపటాన్, గుల గట్టు,బాబు, రావుజి నాయక్, మైస రమేష్, ఐలేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా చట్టాల అమలులో పాలకులు విఫలం

**- ? సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ**

**- ?కొత్తగూడెంలో ఘనంగా మహిళా సమాఖ్య ఆవిర్భావ వేడుకలు**

**- ?మహిళా సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి : మున్నా లక్ష్మి కుమారి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.04/ అక్షరం న్యూస్ :** సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. సిపిఐ అనుబంద భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.డబ్ల్యూ) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో లక్ష్మి కుమారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొట్టమొదటిగా పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాడం చేస్తోందన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని, మహిళలాకు ఎక్కడ అన్యాయం జరిగినా స్పందిస్తూ న్యాయం జరిగే వారు బాదిత మహిళలకు అండగా నిలుస్తోందన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాల్లు మామిడాల ధనలక్ష్మి, కరిష రత్నకుమారి, మంద నిర్మల, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, ఎస్ కె. షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, ఎం.అనసూర్య, ఎం.విజయలక్ష్మి, ఎస్ కె. షమీమ్, కె.నాగమణి, బి.శాంతి, ప్రమీళ, సమ్మక్క, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు






**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ జూన్ 4 అక్షరం న్యూస్/** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలోఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించినందుకు మండల కేంద్రం, అశోక్ నగర్ గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి, నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచాలు, పేల్చి మిఠాయిలుపంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు కే దేవేందర్రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో గత ఐదు సంవత్సరాల నుండి జగన్ అరాచకాలకు చరమగీతం పాడి నిశ్శబ్ద విప్లవంతో నారా చంద్రబాబు నాయుడ్ని అఖండ విజయంతో గెలిపించినందుకు ఆంధ్ర ప్రజలకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. చంద్రబాబు నాయుడు గెలుపుతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ పూర్వ వైభవం పుంజుకుంటుందని, పార్టీని వీడిన వారు మళ్లీ పార్టీలోకి రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎల్లబోయిన సత్యనారాయణ, నాయకులు రత్నాసాగర్, నయిని కుమార్, నూకల వెంకటేశ్వర్లు, వడ్లకొండ వెంకన్న కోల వెంకన్న, గుండ్ల లచ్చయ్య రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు...



**- ధనియాకుల నారావు,మండల కాంగ్రేస్ అధ్యక్షుడు...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 4/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ, సీపీఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం రేయి, పగలు కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు. పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు రెండు నెలలుగా క్షేత్రస్థాయి లో కష్టపడిన సిపిఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధికై కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. పోరిక బలరాం నాయక్ ఘన విజయం సాదించడంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సారద్యంలో గార్ల మండలంలో 21603 ఓట్లకు గాను, 14,306 ఒట్ల మేజారిటి సాదించుటలో సహకరించిన ప్రతీ ఒక్కరికి,గార్ల మండల ఒటరు మహాశయులకు మండల కాంగ్రేస్ పార్టీ తరుపున పేరుపేరున దన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘన విజయాని కృషి చేసిన మండల కాంగ్రేస్ సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్తలకు, కాంగ్రేస్ పార్టీ అనుబంద సంఘాలకు, కూటమి మిత్రులైన సిపిఐ, సిపిఎం, పార్టీల నాయకులకు శ్రేణులకు దన్యవాదాలు తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ గెలుపుతో నర్సంపేటలో సంబరాలు

**- జనసేన పార్టీ ఇన్చార్జి శివకోటి యాదవ్**






**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ /జూన్ 4 అక్షరం న్యూస్:** జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ ఘన విజయంతో నర్సంపేటలో అంబరాన్ని అంటిన పార్టీ శ్రేణుల సంబరాలుజన సైనికులతో కలిసి నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ప్రజలకు స్వీట్లను పంపిణీ చేసిన నియోజవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్, ఆనందోత్సాహంతో రంగులు పూసుకున్న పార్టీ శ్రేణులులిపవన్ కళ్యాణ్ గెలుపు రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి , జనసేన 21 /21 సీట్లు సాధించడం గొప్ప విషయం, రేపు తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతంకు గొప్ప నాందిలిఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి గెలుపుసునామి ప్రజల్లో వచ్చిన గొప్ప మార్పుకు సంకేతం .ఈ వేడుకలలో నర్సంపేట నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు వంగ,మధు, ఓర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్,లి లిషేక్ హుస్సేన్, మిలాన్,గంగుల రంజిత్, దేవి,డ్ నాగరాజు,పోషాల కార్తిక్ ,రాపోలు సురేష్ శ్యాం నవజీవన్ ,తదితరులు పాల్గొన్నారు.

# RRR @ 4,67,847

- ఆర్.ఆర్.ఆర్ భారీ గెలుపు
- 4,67,847 ఓట్ల మెజార్టీ
- జిల్లాలో ఎంపీ అభ్యర్థి ఆర్.ఆర్.ఆర్ గెలుపులో పి.ఎస్.ఆర్ మార్క్
- ఆర్. ఆర్.ఆర్.గెలుపు కై చెమటోడ్చిన మిత్రపక్షాలు
- భారీ మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి జిల్లా/





కొత్తగూడెం/ జూన్04 /అక్షరం న్యూస్: ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రి జిల్లాలో ఎన్నడూ లేనంత గా లోక్ సభ ఎన్నికల్లో అన్ని పార్టీలు చెమటోడ్చాయి , కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నాన్ లోకల్ అంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలు బెడిసికొట్టాయి. ఉమ్మడి జిల్లాలో రామ సహాయం రఘురాం రెడ్డి పేరు ప్రకటించిన నాటి నుంచి ఆయన గెలుపుకు మిత్రపక్షాలు విపరీతంగా కృషి చేసాయి. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై కేసీఆర్ రంగంలోకి దిగిన ఫలితం లేకుండా పోయింది. ఇక శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి మంత్రి పదవి చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మ్యాజిక్ మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో కనబడింది . మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడైన రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపును జిల్లాలో ని ముగ్గురు మంత్రులు ఆర్.ఆర్.ఆర్ గెలుపును సునాయాసం చేశారు. ఇటు కాంగ్రెస్ శ్రేణులను అటు మిత్ర పక్షాలను ఏకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు. ఇక ఇప్పటి వరకు జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 12సార్లు గెలిచింది. జూన్ 04 ఉదయం నుంచి మొదలైన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు లో మొదట బ్యాలెట్ ఓట్లను లెక్కించగా బ్యాలెట్ ఓట్లలో కూడా కాంగ్రెస్ 7,326 ఓట్లతో ముందంజలో ఉంది ఇక బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నుంచే మెజార్టీ ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ఓటింగ్ లెక్కింపు పూర్తైయ్యే సమయానికి 4,67,847 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.



**ఎవరూ ఊహించని మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు మంత్రి పొంగులేటి**

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. 4,67,847లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

